ఉత్సాహంగా ఫ్రీడం రన్

జెండా ఊపి ఫ్రీడమ్ రన్ ప్రారంభిస్తున్న కలెక్టర్ నిఖిల, జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

వికారాబాద్, ఆగష్టు 11, ప్రభాతవార్త ః స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలలో భాగంగా గురువారం జిల్లా కేంద్రంలో పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఫ్రీడమ్ రన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిఖిల, జిల్లా ఎస్పీ కోట్టిరెడ్డి, ప్రజా ప్రతినిధిలులు, అధికారులు, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎన్నెపల్లి చౌరస్తా నుంచి ఎన్టీఆర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ని జిల్లా కలెక్టర్ నిఖిల జెండా ఊపి ప్రారంభించారు. ఎన్టీఆర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సభలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరిలో దేశభక్తి భావాలను పెంపొందించేందుకు స్వతంత్ర్య భారత వజ్రోత్సవాలలో భాగంగా ప్రత్యేకంగా 15 రోజుల పాటు వైభవంగా వేడుకలు నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రతి సంవత్సరం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించుకుంటామని, 75 సంవత్సరాల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించుకోవడం ఎంతో గొప్ప విషయమన్నారు. ఇందులో భాగంగా ఇంటింటికి జెండా పంపిణీ కార్యక్రమం, ఫ్రీడమ్ ర్యాలీ, ఫ్రీడమ్ ఆటల పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా ఎస్పీ కోటిరెడ్డి మాట్లాడుతూ, యువత, మేధావులు స్వాతంత్ర్య వజ్రోత్సవాలలో ఉత్సాహంగా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, మున్సిపల్ చైర్పర్సన్ చిగుర్లపల్లి మంజుల, ఎఎస్సీ ఎం.ఎ.రషీద్, జడ్పీ సీఈఓ జానకిరెడ్డి, ఎంపీపీ చంద్రకళ, ఎంపీడీఓ సత్తయ్య, మున్సిపల్ కమీషనర్ శరత్‌చంద్ర ఉన్నారు.

కీసర మండలంలో

కీసర,ఆగస్టు11,ప్రభాతవార్తః దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనుభావులు తమ ప్రాణాలను అర్పించి ప్రస్తుతం మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్య ఫలాలు వారి ప్రాణాలను ఫణంగా పెట్టి సముపార్జించారని జిల్లా అదనపు కలెక్టర్ జాన్ శ్యాంసన్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని కీసర ఆర్‌డిఓ కార్యాలయం నుంచి కీసర చౌరస్తా వరకు ఫ్రీడమ్ రన్‌ను నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ జాన్ శ్యాంసన్ జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం కీసర చౌరస్తాలో మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని భవిష్యత్తు తరాలకు తెలియజేయాలన్నారు.అలాగే శనివారం నిర్వహించనున్న ఫ్రీడం ర్యాలీలో యువకులు,ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ప్రతి ఒక్కరూ జాతీయ జెండాను గౌరవించేలా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్,కుషాయిగూడ ఏసిపి రశ్మిత పెరమాల్,జడ్పి సిఈఓ దేవసహాయం,కలెక్టరేట్ ఏఓ వెంకటేశ్వర్లు,ఆర్‌డిఓ రవి,సర్పంచ్ నాయకపు మాధురి,ఎంపిటిసిలు పండుగ కవిత శశికాంత్,తటాకం నారాయణశర్మ,వివిధ శాఖల అధికారులు, యువకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కీసరలో ఫ్రీడమ్ రన్‌ను నిర్వహిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ జాన్ శ్యాంసన్

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

రక్షాబంధన్ సోదరభావానికి ప్రతీక

-రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 11, ప్రభాతవార్త : రక్షాబంధన్ (రాఖీపండుగ) ఆత్మీయతకు, అనుబంధానికి ప్రతీక అని, సోదర భావానికి వేధిక అని రాఖీ పండుగను ప్రజలు ఘనంగ జరుపుకోవాలని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి సూచించారు. గురువారం ఆయన పేర్కొంటూ దేశవ్యాప్తంగ ప్రజలంతా ఘనంగ జరుపుకునే రక్షాబంధన్ పండుగ సోదరభావానికి ప్రతీకగ నిలుస్తుందన్నారు. జీవితాంతం అండగ తమకు ఉండాలని ఆడబిడ్డలు తమ అన్నదమ్ములకు అనురాగంతో చేతిక రక్షాబంధాన్ని కట్టటం జరుగుతుందని, గొప్ప సాంప్రదాయమని మంత్రి అన్నారు. ఇది అన్నాచెల్లులు, అక్కా తమ్ముళ్ల జరుపుకునే మహత్తరమైన ఆత్మీయ పండుగ అని అన్నారు. ప్రజలలో సహోదర ఔనత్యాన్ని పెంచుతుందన్నారు. అనదాధిగ వస్తున్న ఈ రాఖీ పండుగ ఈ సారి స్వతంనరత భారత వజ్రోత్సవాల సందర్భంగ రావటం విశేషమని మంత్రి మల్లారెడ్డి పేర్కొన్నారు. రక్షాబంధన్ వేడుకల్లో ప్రజలందరు భాగస్వాములు కావాలని సూచించారు. ఆత్మీయతతో పాటు జాతీయత స్ఫూర్తిని ఈ సారి చాటాలని అన్నారు. ప్రజలకు రాఖీ పండుగ సందర్భంగ మంత్రి మల్లారెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.

మంత్రి ఇలాఖలో లక్షలు పోసినా వెలుగని లైట్లు

- ప్రజలకు తప్పని పాట్లు -వేసిన మూడు నెలలకే మసకబారిన వీధి దీపాలు -ఆందోళనలో ప్రజలు

గుండ్లపోచంపల్లిలో వెలుగని వీధి లైట్లు

మేడ్చల్, ఆగస్టు 11. ప్రభాతవార్త ః రాత్రి సమయంలో ప్రజలకు వెలుగు అందించేందుకు గాను ఏర్పాటు చేసిన వీధి దీపాలు కొంత కాలానికే గుడ్డి దీపాలుగా మారి దారులు మసకబారుతున్నాయని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటికి చెందిన పలు వార్డుల ప్రజలువాపోతున్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలో 5, 12, 13, 14 వ వార్డులల్లో గత కొన్ని నెలల క్రితం సుమారు రూ 40 లక్షల నిధులతో మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా అట్టహసంగా వీధి దీపాలను ప్రారంభించారు. మైసమ్మగూడ నుండిగుండ్లపోచంపల్లికి వచ్చే రోడ్డులో ఉన్న నల్లకుంట చెరువు వద్ద నుండి గ్రామం సమీపం వరకు సుమారు అర్ధ కిలోమీటర్ మేర ఈ అదునాతన వీధి దీపాలు ఏర్పాటు చేశారు.నగరానికి ఆనుకుని ఉండి దినదినాభివృద్ధి చెందుతున్న గుండ్లపోచంపల్లి మున్సిపాలిటి పరిధిలో అత్యాదినిక భవణాలు ఏర్పాటవుతున్నాయి. ముఖ్యంగా అపెరల్ పార్కు పక్కనఅత్యాదునిక ఆకాశ హర్మ్యాల బహుల అంతస్థులు ఏర్పాటవుతున్నాయి. ఇక్కడ వందలాది మంది కార్మికులు పని చేస్తున్నారు. వీరే కాకుండ పక్కన ఉన్న అపెరల్ పార్కులో మహిళలు సాయంత్రం పొద్దుపోయేవరకు కూడ పని చేస్తూ గ్రామంలో నివాసం ఉంటున్నారు. వీరు వెళ్లే ఈ దారిలో లక్షలు ఖర్చు పెట్టి ఏర్పాటు చేసిన లైట్లు మాత్రం అక్కడక్కడమినికుమినికుమంటూ వెలుగడమే కాని డబ్బులు ఖర్చు పెట్టి వేసిన విదంగా రాత్రిళ్లను మాత్రం వెన్నెల వెలులుగా మార్చడం లేదు. కార్మికులు, మహిళలు ప్రతిరోజు పొద్దుపోయే వరకు పని చేసి ఇంటికి రాత్రి వేళల్లోనె ఈ ప్రాంతం దారిలోనె వెలుతుంటారు. వీధి లైట్లు వెలుకగా చీకట్లో పలు మార్లు రోడ్డు ప్రమాదాలు చోటు జరుగడంతో పాటు దొంగతనాలు చోటు చేసుకుంటున్నాయని పలువురు వాపోయారు. అంతే కాకుండా అసాంఘిక కార్యకలాపాలకుతావిచ్చే విదంగా మారిందని ఆరోస్తున్నారు. లక్షలు ఖర్చు పెట్టి వేసిన ఈ లైట్లు నాసిరకంకారణంగానె మసకబారిపోతున్నాయని ప్రజలు పలు మార్లు అక్కడి వార్డు కౌన్సిలర్లు బాలరాజు, శ్రీనివాస్, మల్లికార్జున్ ముదిరాజ్, హేమంత్‌రెడ్డిలకు విజ్ఞప్తులు చేసినా వారు పట్టించుకున్న పాపాన పోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పేరుకు మాత్రం లక్షల రూపాయలు తీసుకుని లైట్లు ఏర్పాటు చేశారనే ప్రచారం ఉన్నప్పటికిని, నాసిరకం లైట్లు వేసిన కాంట్రాక్టరు వద్ద ఆమ్యామ్యాలకు ఆశపడి అధికారంలో ఉన్న నాయకులు సదరు కాంట్రాక్టర్‌ను నిలదీయడం లేదనే విమర్శలు వెలువెత్తుతున్నాయి, అంతే కాక నాసిరకం పనులను నియంత్రించడంలో కీలకపాత్రపోసించాల్సిన డీఈ, ఏఈలు ఇష్టారీతిగా బిల్లులు చేసి కాంట్రాక్టర్‌కు వత్తాసు పలుకడంతోనె నాసిరకంగా లైట్లు ఏర్పాటయ్యాయని బహిరంగా రహస్యంగా మారింది. ఏర్పాటు చేసిన కొత్తలో ఉజ్వలంగా వెలిగిన ఈ లైట్లే కేవలం ఆరు నెలలకే మసకబారిపోయాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. సాక్షాత్తు రాష్ట్ర మంత్రిగా మల్లారెడ్డికి చెందిన గ్రామంగా పేరుగొన్న ద గ్రేట్ గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలో నాసిరకం పనులు చేపడుతున్నా మంత్రితో పాటు మంత్రికి బందువైన మున్సిపల్ చైర్మన్‌కు కూడ పట్టడం లేదా అనె విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు పట్టించుకుని కాంట్రాక్ట్ మెడలు వంచి వెంటనే లైట్లను ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ప్రశాంతంగా సాగిన కందుకూరు మండల సర్వసభ్య సమావేశం

మండల సర్వసభ్య సమావేశం

కందుకూరు, అగస్టు 11, ప్రభాతవార్త: కందుకూరు మండల సర్వసభ్య సమావేశం గురువారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ ప్రాంగణంలో జరిగింది. ఎంపిపి మంద జ్యోతి పాండు అద్యక్షతన ఉదయం 11.30 గంటలకు ప్రారంబం కాగా బదిలీపైన వచ్చిన ఎంపిడిఓ వెంకట్రాములు, ఇటీవలే పదవీ బాధ్యతలు చేపట్టిన మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ యస్ సురేందర్‌రెడ్డి లను మండలం తరుపున సన్మానించారు. చర్చ ప్రారంభానికి ముందు ఎంపిపి జ్యోతి సమావేవానికి వచ్చిన ఆయా శాఖల అధికారుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక అంశంకింద ఎంపిపి మాట్లాడుతూ... ఇటీవలి కాలంలో మండలంలో సాదారణ నిదుల కింద అడ్వాన్స్‌గా చేపట్టిన పనులకు నిధులు మంజూరి కాకపోవడం ప్రజా ప్రయోజనాల పనులు చేపట్టడం జరిగిందన్నారు. నిధుల లేమి కారణంగా పనులు చేపట్టిన వారికి పెమెంట్ చేయలేకపోవడం సమస్యగా మారిందన్నారు. ఇటీవల మండానికి మంజూరి అయిన స్పెషల్‌గ్రాంట్స్ కొత్తపనులను ఇవ్వకుండా పాతబకాయీలు తీర్చాలని అనుకోవడం జరిగిందని అయితే నిబందనలు ఒప్పుకోవని ఈ విషయాన్ని మంత్రి సబితాఇంద్రారెడ్డి దృష్టికి తీసుకు వెల్లడం జిగిందని ఈ విషయమై మంత్రి సబితారెడ్డి చొరవతీసుకుని స్పెషల్ గ్రాంట్ కింద మండలానికి వచ్చిన నిధులను అర్జెస్ట్ అయ్యేలే చూడాలని జిల్లా అదికారులకు విన్నవించగా సమస్యకు పరిష్కారం లభించిందని ఈ విషయమై మంత్రి సబితా ఇద్రారెడ్డి కి మండల పరిషత్ తరపున ప్రజల తరపున సర్వసభ్య సమావేశం సభ్యుల తరపున ప్రత్యేక దన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఎంపిపి జ్యోతి తెలియజేశారు. అనంతరం ఎంపిపి జ్యోతి అధ్యక్షతన అంశాల వారిగా చర్చను ప్రారంబించారు. వ్యవసాయ శాఖ పద్దుపైన మొదటి అంశం ప్రారంబం కాగా మండలంలో వ్యవసాయ సాగు రైతుబందు, రైతు బీమా ఎరువులు, విత్తనాలు వంటి అంశాలపైన సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఇన్‌చార్జి ఎంఎఓ యాదగిరి సమాదానాలు చెప్పారు. ఈ సందర్భంగా విద్యాశాఖ పద్దుపైన జరిగిన చర్చ సందర్భంగా మీర్ఖాన్‌పేట ఉన్నత పాఠశాలలో తెలుగు పండిత్ కావలసి ఉన్నదని అదేవిదంగా లేమూరు జిపి శామగడ్డ ప్రైమరీ పాఠశాలలో ఉపాద్యాయుని ఏర్పాటు మాలగూడూరుపాఠశాలో ఉపాద్యాయుని ఏర్పాటు వంటి అంవాలను వెంటనే పరిష్కరించడం జరుగుతుందని ఇన్‌చార్జి ఎంఇఓ క్రిష్ణ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో 8 వతరగతి వరకు అగ్ల మాద్యమం బొదిస్తున్నందున ఈ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య చాలా పెరిగందన్నారు. అదేవిదంగా త్వరలో విద్యార్థులకు యూనిఫాం సమకూరుస్తున్నట్లు తెలిపారు. పశుసంవర్ధక శాఖ వారి తరపున త్వరలో రెండవవిడత గిర్రెల పంపినీ కార్యక్రమం జరుగుతుందని పశుసంవర్ధక శాఖ అధికారులు తెలిపారు. గ్రామాల వారిగా అందిస్తున్న కరోనా బూస్టర్ డోస్‌లు అందరు సద్వినియోగం చేసుకోవాలని ఎలాంటి అపోహలు లేకుండా గతంలో కరోనా టీకాలు తీసుకున్న వారంతా బూస్టర్ డోస్ తీసుకోవాలని వైద్యాధికారి డా రాధిక తెలిపారు. ఈ విషయంలో ప్రజా ప్రతినిదులు ప్రజలలో అవేర్‌నెస్ తీసుకురావాలని కోరారు. గ్రామాలకు సరఫరా అవుతున్న మిషన్ భగీరత నీటిని ప్రజలంగా తాగాలని ఇంకా ఎవరికైనా నీటి కనక్షన్ లేకుంటే గ్రామ పంచాయతీలో దరకాస్తు చేసుకుంటే వారి పరిశీలన ప్రకారం నల్లా కనక్షన్ ఇవ్వడం జరుగుతుందని ఎఇ తెలిపారు. ఈ సారి జరిగిన మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా సాగింది. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి, జిల్లా గ్రందాలయ సంస్థ చేర్మెన్ కె పాండురంగారెడ్డి, ఎఎంసి చేర్మెన్ యస్ సురేందర్‌రెడ్డి, పిఎసిఎస్ చేర్మెన్ డి చంద్రశేఖర్, ఎంపిడిఓ వెంకట్‌రాములు, తహసీల్దార్ జ్యోతి, అయా శాఖల అధికారులు ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నూతన కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్ నిఖిల

హెలిప్యాడ్ స్థలిని పరిశీలిస్తున్న కలెక్టర్ నిఖిల, ఎస్పీ కోటిరెడ్డి

వికారాబాద్, ఆగష్టు 11, ప్రభాతవార్త ః జిల్లా ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో భాగంగా జిల్లా చేపడుతున్న జిల్లా కలెక్టర్ నిఖిల క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గురువారం నూతన కలెక్టరేట్ కారానయలయంలో చేపట్టిన సుందరీకరణ పనులను, ఎన్నెల నుంచి కలెక్టర్ కార్యాలయం మార్గంలో ప్రధాన రహదారుల వెంబడి అవెన్యూ ప్లాంటేషన్, రహదారుల పరిశుభ్రత పనులను పరిశీలించారు. ప్రధాన రహదారులపై ఉన్న గుంతల మరమ్మత్తుల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆర్‌అండ్‌బి అధికారులను ఆదేశించాఉ. ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా హెలిప్యాడ్ ఏర్పాటు కొరకు జిల్లా ఎస్పీ కోటిరెడ్డి తో పాటు కలెక్టర్ పోలీస్ గ్రౌండ్‌ను పరిశీలించారు. కలెక్టర్ వెంట ఆర్‌అండ్‌బీ ఈఈ లాల్‌సింగ్, డీఈ శ్రీధర్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ శరత్‌చంద్ర తదితరులు ఉన్నారు.

నేడే రక్షాబంధన్..జోరుగా రాఖీల విక్రయాలు

-మార్కెట్ కిటకిట..ట్రాఫిక్ ఇబ్బందులు

ఘట్‌కేసర్‌లో రాఖీలు విక్రయిస్తున్న వ్యాపారులు

ఘట్‌కేసర్, ఆగష్టు 11, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలంలో రాఖీ పండుగను సాంప్రదాయబద్ధంగా జరుపుకునేందుకు ప్రజలు అవసరమైన కొనుగోలు చేస్తున్నారు. శుక్రవారం రాఖీ పౌర్ణమి సందర్భంగా ఘట్‌కేసర్ పట్టణంలోని దుకాణాలు రద్దీగా మారాయి. జాతీయరహదారిపై పెద్ద సంఖ్యలో రాఖీ దుకాణాలు వెలిశాయి. సోదరి, సోదరుల అనురాగానికి ప్రతీకగా రక్షాబంధన్ పండుగను జరుపుకుంటున్నారు. తమ సోదరులకు రాఖీలు కట్టేందుకు మహిళలు అవసరమైన కొనుగోళ్లు చేస్తుండటంతో పట్టణంలో మార్కెట్ రద్దీగా మారింది. రాఖీలు, మిఠాయిలు, పూల దుకాణాల్లో విక్రయాలు జోరుగా జరుగుతున్నాయి. 5 రుపాయల నుంచి 500 వరకు రాఖీలు వివిధ రూపాలలో అందుబాటులో ఉన్నాయి. దుకాణాల వద్ద రద్దీ, రోడ్డు పైనే వాహనాల పార్కింగ్ చేస్తుండటంతో పట్టణంలోని అంబేద్కర్‌చౌరస్తా, బ్రూక్‌బాండ్ చౌరస్తా, బస్‌టెర్మినల్, ఎదులాబాద్‌రోడ్డుపై ట్రాఫిక్ సమస్య ఏర్పడి వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు.

బ్యాంకు దోపిడీకి దుండగుల విఫల యత్నం

యాచారం, ఆగస్టు 11 ప్రభాతవార్త

సీసీ కెమెరాలకు స్ప్రే రంగు పోసి బ్యాంకు కిటికీని తొలగించి దుండగులు బ్యాంకు దోపిడికి చేసిన ప్రయత్నం విఫలమైన సంఘటన మండల పరిధిలోని నందివనపర్తి ఎస్‌బిఐలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. సిఐ లింగయ్య, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో ఉన్న ఎస్‌బిఐ బ్యాంకుకు కన్నం వేయడానికి ప్రయత్నం చేసి దొంగలు విఫలమయ్యారు. బ్యాంకు వెనుకాల ఉన్న ఇటుకులతో మూసివేయబడిన గోడను తొలగించారు. గతంలో కన్నం వేసే సమీపంలో 20 రోజుల క్రితం చిన్న గ్యాస్ సిలిండర్లు పేలాయి. దొంగలు గొడుగులతో ముఖం కనబడకుండా కప్పుకుని వచ్చి సిసి కెమెరాలకు స్ప్రే ద్వారా నల్లటి రంగులు పూశారు. దొంగతనానికి ముందుగానే సిసి కెమెరాలకు స్ప్రే రంగులు వేయడంతో వారిని గుర్తు పట్టడం కష్టంగా మారిందన్నారు. సిలిండర్ పేలినప్పుడే దానిపై విచారణ జరపాల్సి ఉందని బ్యాంకుకు భద్రత కల్పించాలని సూచనలు చేశారు. గ్రామపంచాయితీ కార్యాలయంలో ఉన్న సిసి కెమెరాల్లో పుటేజిలను పరిశీలించి విచారణ చేపడతామన్నారు. బ్యాంకు మేనేజర్ సునీత ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

గుట్టుచప్పుడు కాకుండా 'రేషన్' బియ్యం దందా .!

- దర్జాగా సరిహద్దులు దాటించేందకు యత్నం
- తాండూరులో టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులు
- సుమారు 300బస్తాల రేషన్ బియ్యం పట్టివేత
- ఎమ్మెల్యే అనుచరుడు టిప్పు సుల్తాన్ అనే వ్యక్తివిగా గుర్తింపు

పోలీసులు స్వాదీనం చేసుకున్న రేషన్ బియ్యం.

బియ్యం తరలిస్తున్న డిసీఎం

తాండూరు, అగస్టు 11, ప్రభాతవార్త : రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకుటుందో.. తమ దందా కొనసాగించడానికి బియ్యం మాఫియా అంతకన్నా ఎక్కువే ప్రయత్నిస్తోంది. ఎప్పటికప్పుడు కొత్త దారులు వెతుకుతూ దర్జాగా అక్రమ దందా సాగిస్తున్నారు. వికారాబాద్ జిల్లా తాండూరులో గుట్టుచప్పుడు కాకుండా రేషన్ బియ్యం దందాను కొనసాగిస్తున్నారు. నేతలు, ప్రజాప్రతినిధుల అండతో దర్జాగా లారీలు, డిసీఎంలలో సరిహద్దులు దాటించేందుకు యత్నిస్తున్నట్లు తెలుస్తుంది. తాజాగా గురువారం తాండూరులో టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులతో పెద్ద ఎత్తున రేష్ బియ్యం దందా సాగుతున్నట్లు వెలుగులోకి వచ్చింది. తాండూరు పట్టణంలోని నెహ్రూగంజ్‌లో ఓ దుకాణంలో నుండి కర్ణాటక తరలించేందకు డీసీఎంలో రేషన్ బియ్యం లోడ్ చేస్తుండగా వికారాబాద్ జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. ఈ క్రమంలో సుమారు 300వరకు బియ్యం బస్తాలను ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. తాండూరు నుండి కర్ణాటక తరలిస్తున్నట్లు టాస్క్‌ఫోర్స్ పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. ఈ రేషన్ బియ్యం టిప్పు సుల్తాన్ అనే వ్యక్తికి సంబందించినవిగా పోలీసులు పేర్కొన్నారు. అయితే టిప్పు సుల్తాన్ స్థానిక ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డికి అనుచరుడిగా ఉండటం విశేషం. ఎమ్మెల్యే అనుచరుడిగా ఉంటూ ఆయన అండతోనే అక్రమ బియ్యం వ్యాపారానికి తెర లేపినట్లు పలువురు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. తెరవెనుక కొందరు వ్యాపారులు, పలుకుబడి కలిగిన నేతలు బియ్యం మాఫియాకు తెరలేపినట్లు ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. చిన్న చిన్న ఆటోలలో రేషన్ బియ్యాన్ని రహస్య ప్రాంతాలకు తరలించి బడా వ్యాపారులకు అమ్ముకుంటున్నట్లు తెలుస్తుంది. అక్కడి నుంచి వ్యాపారులు రీసైక్లింగ్ చేసి సరిహద్దు రాష్ట్రాలకు తరలిస్తున్నట్లు సమాచారం.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

కీసర, ఆగస్టు11, ప్రభాతవార్తః సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ చైర్మన్ గుండ చంద్రయ్య తెలిపారు.గురువారం మండల కేంద్రంలోని కీసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. అ నంతరం నెలవారీ సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ తమ పరి సర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.డెంగ్యూ పాజిటివ్ కేసులను అనుసరించాల్సిన డిఎస్‌ఓను మెడికల్ ఆఫీసర్‌లకు సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోకపోతే మలేరియా,డెంగ్యూ వ్యాధిన పడుతారన్నారు.ఈ సీజన్‌లో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి తమ ప్రాణా లను కాపాడుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి శ్రీనివాస్,మండల వైద్యాధికారి సరిత పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ మానవ హక్కుల కమీషన్ చైర్మన్ గుండ చంద్రయ్య

షాద్‌నగర్‌కు చేరుకున్న వీర్లపల్లి శంకర్ పాదయాత్ర

పాదయాత్ర చేస్తున్న వీర్లపల్లి శంకర్.

షాద్‌నగర్, ఆగస్టు 11, (ప్రభాతవార్త) : వజ్రోత్సవాల్లో భాగంగా స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జీ వీర్లపల్లి శంకర్ చేపట్టిన పాదయాత్ర గురువారం షాద్‌నగర్‌కు చేరుకుంది. గత రెండు రోజులుగా చౌదరిగూడ, కొందుర్గు మండలాల మీదుగా చేపట్టిన పాదయాత్ర గురువారం ఫరూఖ్‌నగర్ మండలంలోని అయ్యవారిపల్లి గ్రామంలోకి ప్రవేశించింది. అక్కడి నుంచి భీమారం, రామేశ్వరం, అన్నారం మీదుగా షాద్‌నగర్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా షాద్‌నగర్‌లో వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... అవినీతి పరులకు బీజేపీ పార్టీ అడ్డగా నిలిచిందని, దేశాన్ని దోచుకునే నేతలకు బీజేపీ ఆశ్రయమిస్తుందని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలపై పెట్టిన ఈడీ కేసులను వారిపై ఎందుకు పెట్టడం లేదని ఆయన ప్రశ్నించారు. దేశం కోసం నెహ్రూ 16 ఏళ్లు, ఇందిగా గాంధీ 6 సంవత్సరాలు జైలు జీవితాన్ని గడిపారన్నారు. దేశం కోసం గాంధీలు కుటుంబాన్ని త్యాగం చేశారని, అలాంటి నేతలు బీజేపీలో ఒక్కరైనా ఉన్నారా అని ఆయన ప్రశ్నించారు. బీజేపీ, టీఆర్ఎస్ పార్టీలు రెండు ఒక్కటే అని, వారు ప్రజలను మోసం చేసి పబ్బం గడుపుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ఈ పాదయాత్రలో ప్రతి గ్రామంలో టీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ప్రజను ఏవిధంగా మోసం చేస్తున్నారో వివరిస్తున్నామని ఆయన తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు, ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటిపై జెండా ఎగురవేయాలి

దోమ.ఆగష్టు 11 ప్రభాతవార్త : 75వ స్వాతంత్ర భారత వజ్రోత్సవాల వేడుకల్లో భాగంగా మండల పరిధిలోని ఆయా గ్రామాలలో జాతీయ జెండా వారోత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిపి అనసూయ,జడ్‌పిటిసి నాగిరెడ్డి,వైస్‌ఎంపిపి మల్లేశం,బొంపల్లి పెద్దతాండాలో మెక్కలు నాటి నీటిని పోశారు.వజ్రోత్సవ వేడుకల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అందుకు గ్రామస్థాయిలో అన్ని ఏర్పాట్లు చేయాలని గ్రామసర్పంచులు ఎంపీటీసీలు గ్రామ కార్యదర్శులకు తెలియజేశారు.22 వ తేది వరకు రోజు వారీగా ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన కార్యమ్రాల్లో పాల్గోనాలని ఆదేశించారు.దోమ కస్తూర్బి గాందీ బాలికల పాఠశాలలో డెబ్బై ఐదు సంఖ్య ఆకృతిలో సర్పంచ్ రాజిరెడ్డి తో కలిసి మెక్కలు నాటారు.ఈ కార్యక్రమములో దోమ యంపిటిసి అనితాయాదయ్యగౌడ్,బోంపల్లి యంపిటిసి రాములు,ఉపసర్పంచ్ గోపాల్‌గౌడ్,బోంపల్లి ఉపసర్పంచ్ షఫీ,బంగ్లయాదయ్య,ఐకెపి సిసి జంగయ్య,పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్,మహిళా సమాఖ్య అద్యక్షురాలు జ్యోతి,ప్రిన్సిపల్ మంగమ్మ,వార్డు మెంబర్లు పాల్గోన్నారు.

సోదరి సోదరీమణుల ఆత్మీయబంధం...రాఖీ పండుగ

నాగారం ఆగస్టు7,ప్రభాతవార్త : అన్నా చెల్లెళ్లు,అక్కా తమ్ముళ్లు ఆత్మీయబంధానికి మరోపేరు రాఖీ పౌర్ణమి అని నాగారం సెరినిటి పాఠశాల కరస్పాండెంట్ నోముల జంగిరెడ్డి అన్నారు.గురువారం పండుగ సందర్భంగా సెరినిటి పాఠశాలలో చిన్నారుల మధ్య సోదరి కట్టిన రక్షాబంధనాన్ని స్వీకరించి సోదరుడు సోదరికి రక్షణగా ఉంటామని పండుగను ఘనంగా జరుపుకున్నారు.కార్యక్రమంలో పాఠశాల ముఖ్యకార్యదర్శి నోముల వసంత,అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ సుబ్బారావు,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

జారతుల్లా పండుగ శుభాకాంక్షలు

నాగారం ఆగస్టు11,ప్రభాతవార్త : నాగారం మున్సిపాలిటీ పరిధిలోని ముస్లిం సోదరులు జారతుల్లా పండుగను అతిపవిత్రంగా జరుపుకున్నారు.గురువారం జారతుల్లా పండుగ సందర్భంగా ముస్లిం మత పెద్దలు ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా మహమ్మద్ జలీల్,అన్నం రాజు,మహేష్,వెంకటేష్,ఎ అంజి,జారతుల్లా పండు శుభాకాంక్షలు తెలిపారు.

ఇంటింటికి మొక్కలు పంపిణీ చేసిన కౌన్సిలర్

మొక్కలను పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ కృష్ణవేణి రవీందర్‌రెడ్డి తదితరులు

మేడ్చల్, ఆగస్టు 11. ప్రభాతవార్త ః స్వాతంత్ర్య సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చేపడుతున్న భారత వజ్రోత్సవాల్లో భాగంగా మేడ్చల్ మున్సిపాలిటిలోని 21 వార్డులో కౌన్సిలర్ కృష్ణవేణి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి మొక్కలను పంపిణీ చేశారు.ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని, వజ్రోత్సవాలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పలువురు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శైలజా హరినాథ్, నాయకులు రవీందర్‌రెడ్డి, విష్ణుచారీ, ప్రతాప్, రమేష్, లావణ్య పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశంలో ఎంపిపికి వినతి

సమ్మె చేస్తున్న విఆర్‌ఏలు మండల పరిషత్ సర్వసభ్య సమావేశంకు విచ్చేసి ఎంపిపి డి.ఎల్లుబాయికి వినతిపత్రం అందజేసిన దృశ్యం,పాల్గొన్న వైస్‌ఎంపిపి సుజాత తదితరులు

శామీర్‌పేట, ఆగస్టు 11, ప్రభాతవార్త

మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎంపిపి డి.ఎల్లుబాయిబాబును శామీర్‌పేట మండల విఆర్‌ఏలు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. గురువారం శామీర్‌పేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరుగుతున్నందున సమ్మెలో ఉన్న విఆర్‌ఓలు విచ్చేసి రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి విఆర్‌ఏల సమస్యను తీసుకవెళ్లాలని కోరారు. దీనిలో ఆమెతో పాటు వైస్‌ఎంపిపి సుజాత కూడ పాల్గొన్నారు. ప్రభుత్వ దృష్టికి తీసుకవెళతామని వారు అన్నారు. ప్రభుత్వం విఆర్‌ఏలకు పేస్కేలు ఇవ్వాలని, అర్హత ఉన్న వారికి ప్రమోషన్‌లు ఇవ్వాలని కోరుతున్నట్లు వారు పేర్కొన్నారు. విఆర్‌ఏలు గత కొన్ని రోజుల నుంచి నిరవధిక సమ్మెను కొనసాగిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని విఆర్‌ఏలు కోరారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేష్టం..పౌష్టికాహారం అందజేత

అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీలకు పౌష్టికాహారం అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్, వైస్‌చైర్మన్ మాధవరెడ్డి

ఘట్‌కేసర్, ఆగష్టు 11, ప్రభాతవార్త: ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని పొందాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 9వ వార్డులోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని శిశువు మానసిక, శారీరక ఎదుగుదలకు దోహదపడుతాయన్నారు. కాన్పు తర్వాత రెండు, మూడు రోజుల్లో వచ్చే ముర్రుపాలు చాలా ముఖ్యమైనవని పిల్లలకు కనీసం 6 నెలల వరకు తప్పకుండా తల్లిపాలు అందించాలన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డితో కలిసి చైర్‌పర్సన్ గర్భిణీస్త్రీలు, బాలింతలకు గుడ్లు, పౌష్టికాహారం అందజేశారు.కార్యక్రమంలో కౌన్సిలర్ కుతాడి రవీందర్,అంగన్‌వాడీ టీచర్లు,ఆశావర్కర్లు, మహిళలు పాల్గొన్నారు.

కొర్రెములలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

లబ్ధిదారుడికి చెక్కు అందజేస్తున్న సర్పంచ్ వెంకటేశ్ గౌడ్.

ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 11, ప్రభాతవార్త: పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు పొందడానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో దోహదపడుతుందని కొర్రెముల గ్రామ సర్పంచ్ ఓరుగంటి వెంకటేశ్ గౌడ్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం కొర్రెముల పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం అదే గ్రామానికి చెందిన టి. శ్రీనివాస్‌కు సీఎం రిలిఫ్ ఫండ్ కింద మంజూరైన 35 వేల 500 రూపాయల చెక్కును గురువారం సర్పంచ్ వెంకటేశ్ గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కందుల రాజు ముదిరాజ్, వార్డు సభ్యులు ఎరుకల దుర్గారాజు గౌడ్, దయ్యాల ఆంజనేయులు, పర్నాటి బాబు, గుమ్మడివెల్లి బాస్కర్, కట్ట బార్గవి, స్థానిక నాయకులు బొడ్డు నాగార్జున, యు. సత్యనారాయణ, కట్ట నగేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అత్యాధునికి రైస్ ప్రాసెసింగ్ సౌకర్యాన్ని కొనుగోలు

నాగారం ఆగస్టు11,ప్రభాతవార్త : ఇంటెగ్రా ఎసెన్షియా లిమిటెడ్ ఉత్తరప్రదేశ్‌లోని బరేలిలో ఉన్న రైస్ ప్రాసెసింగ్ సౌకర్యాన్ని కొనుగోలు చేసింది.సంస్థ యొక్క ప్రస్తుత వ్యాపార పోర్ట్‌ఫోలియోకు ఆందోళనగా రైస్ ప్రాసెసింగ్ యూనిట్ కొనుగోలు చేయబడింది ఇంటెగ్రా ఎసెన్షియా లిమిటెడ్ కొనుగోలు చేసిన సంస్థలో 66శాతం వాటాలను కలిగి ఉంటుంది.ఈ సౌకర్యం 4500,చదరపు అడుగుల విస్తీరంలో ఉంది.అత్యాధునిక పరికరాలను కలిగి ఉందని వార్షిక సామర్థ్యంతో 21వేల మెట్రిక్ టన్నుల ఎగుమతి నాణ్యమైన బియ్యాన్ని ఉత్పత్తి చేస్తుందని వెల్లడించింది.

ఘనంగా ఫ్రీడం రన్

శ్రీరంగవరంలో నిర్వహించిన ఫ్రీడం రన్‌లో పాల్గొన్న ఎంపిపి. జడ్పిటిసి

గుండ్లపోచంపల్లిలో నిర్వహించిన 2 కే రన్ కార్యక్రమంలో పాల్గొన్న నేతలు

దమ్మాయిగూడలో ఫ్రీడమ్‌రన్ నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్

మేడ్చల్ మండలంలో

మేడ్చల్, ఆగస్టు 11. ప్రభాతవార్త ః రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గుండ్లపోచిపల్లి మున్సిపాలిటిలో స్వతంత్ర్య భారత వజ్రోత్సవ సప్తాహ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. వేడుకల్లో భాగంగా మున్సిపల్ పరిధిలో గురువారం ఫ్రీడం 2 కే రన్ కార్యక్రమాన్ని మున్సిపల్‌కార్యాలయం నుండి మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల వరకు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్ రాములు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, రాజకీయ ప్రముఖులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరంగవరంలో ఫ్రీడం రన్‌ను ప్రారంభించిన ఎంపిపి రజిత, జడ్పిటిసి శైలజ

స్వతంత్య భారత వజ్రోత్సవాల్లో భాగంగా మేడ్చల్ మండలంలోని శ్రీరంగవరం గ్రామంలో గ్రామ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయనందరెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఫ్రీడమ్ రన్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మేడ్చల్ ఎంపిపి రజిత రాజమల్లారెడ్డి, జడ్పీటీసీ శైలజా విజయనందరెడ్డిలు ప్రారంభించారు. వజ్రోత్సవ వేడుకలు హట్టహాసంగా జరుగుతున్నాయనిఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడీవో రమాదేవి, ఎంపీవో వినూత్న,ఎంపిటిసి ప్రకాష్, ఉప సర్పంచ్ నర్సింహ, వార్డు సభ్యులు రాములు, కృష్ణ, నాయకులు,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గౌడవెల్లి గ్రామంలో : మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ సురేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రీడం రన్ కార్యక్రమాన్ని మేడ్చల్ ఎంపిపి రజిత రాజమలారెడ్డి, జడ్పిటీసీ శైలజా విజయనందరెడ్డిలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి హరివర్ధన్‌రెడ్డి, మేడ్చల్ పీఏసీఎస్ చైర్మన్ రణదీప్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రమణారెడ్డి, మాజి సర్పంచ్ జగన్‌రెడ్డి,ఉప సర్పంచ్ పెంటమ్మ, వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

మేడ్చల్ మున్సిపాలిటిలో : స్వతంత్ర్య భారత వజ్రోత్సవ ద్విసప్తాహంలో భాగంగా గురువారం మేడ్చల్ మున్సిపాలిటిలో మున్సిపల్ చైర్మన్ దీపిక నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఫ్రీడం రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని వివేకానంద విగ్రహం నుండి స్థానిక రైల్వే స్టేషన్ వరకు రన్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ సీఐ రాజశేఖర్‌రెడ్డి, తహసీల్దార్ గీత, మున్సిపల్ వైస్ చైర్మన్ రమేష్, కౌన్సిలర్లు గణేష్, నర్సింహస్వామి, మణికంఠగౌడ్,సాయికుమార్, శివకుమార్ యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, హరికృష్ణ, మహేష్, కో ఆప్షన్ సభ్యులు నవీన్‌రెడ్డి, మహబూబ్ అలీ, టీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు శేఖర్‌గౌడ్ నాయకులునర్సింహారెడ్డి, భాస్కర్ యాదవ్, మధుకర్ యాదవ్, రవీందర్, సందీప్‌గౌడ్, నరేందర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కీసర మండలంలో

కీసర,ఆగస్టు11,ప్రభాతవార్తః రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపు మేరకు దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వాతంత్ర్య భారత వజ్రోత్సవం మూడవ రోజు ఫ్రీడమ్ రన్ కార్యక్రమాన్ని దమ్మాయిగూడ మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్ మున్సిపల్ కార్యాలయం నుండి దుబాయ్ బిల్డింగ్ వరకు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచ దేశాలు విస్మయం చెందేలా వేడుకలను నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ స్వతంత్ర్య వజ్రోత్సవాలను ఎంతో ఘనంగా నిర్వహించేలా కార్యక్రమాలు రూపొందించారని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ స్వామి,డిఈఈ సుమతి,మేనేజర్ వెంకటేశం ,కౌన్సిలర్లు గోగుల సరిత,గురవెల్లి వెంకటరమణ,వసుపతి రమేష్‌గౌడ్,రామారం శ్రీహరిగౌడ్,పట్టణ ప్రధాన కార్యదర్శి సంపనబోలు హరిగౌడ్,నాయకులు మోర నరహరిరెడ్డి, మహ్మద్‌ఖాజా,వడియాల వినయ్,ముప్పు రామారావు,సిఐ మధుకుమార్,ఎస్ఐ కౌశిక్,శివనాగప్రసాద్,సాయిలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్‌లో

ఘట్‌కేసర్, ఆగష్టు 11, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్‌లో గురువారం 2కెఫ్రీడంన్ర్ ఉత్సాహంగా జరిగింది. 75వ స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసులు, సిబ్బంది, విద్యార్థులు, నాయకులు ఉదయం రన్‌లో పాల్గొన్నారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రారంభమైన ఫ్రీడంరన్ శివారెడ్డిగూడ, యంనంపేట్ చౌరస్తా, బైపాస్ రహదారి, ఎదులాబాద్‌రోడ్డు మీదుగా కొనసాగింది. అజాదీకా అమృత్ మహోత్సవ వేడుకల్లో నిత్యం ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాతీయ పతాకాలు చేతబూని, నినాదాలు చేస్తూ మందుకు సాగారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్, కమీషనర్ వసంత, ఇన్‌స్పెక్టర్ చంద్రబాబు, ఎస్ఐ విజయకృష్ణమూర్తి, వైస్‌చైర్మన్ మాధవరెడ్డి, మేనేజర్ అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ యాదగిరియాదవ్, కౌన్సిలర్లు వెంకట్‌రెడ్డి, రమాదేవి, సంగీత, అంజనేయులు, అనురాధ, శశికళ, మల్లేశ్, పద్మారావు, జహంగీర్, రవీందర్, మైసమ్మగుట్ట డైరక్టర్ జంగారెడ్డి, పలు యువజన సంఘాల, వాకర్స్ అసోసియేషన్, కళాశాల, పాఠశాల ఎన్‌సీసీ క్యాడెట్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

అన్నోజిగూడలో మున్సిపల్ ఆధ్వర్యంలో ఫ్రీడం రన్

ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 11, ప్రభాతవార్త: పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ ప్లై ఓవర్ నుండి సంస్కతి టౌన్‌షిప్ వరకు స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా గురువారం ఫ్రీడం రన్ నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఫ్రీడం రన్‌లో పలువురు కౌన్సిలర్లు, నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ కొండల్ రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య ఔనత్యాన్ని చాటేందుకు 75 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పక్షం రోజుల పాటు జరుపుకుంటున్నామని అన్నారు. ఫ్రీడం రన్‌లో చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, ఘట్‌కేసర్ సీఐ చంద్రబాబు, కమిషనర్ ఎ. సురేశ్, ఎస్సై రాములు నాయక్, మున్సిపల్ కౌన్సిలర్లు మెట్టు బాల్ రెడ్డి, సింగిరెడ్డి సాయిరెడ్డి, గొంగళ్ల మహేశ్ కురుమ, చింతల రాజశేఖర్, కో ఆప్షన్ సభ్యులు ఎండీ. అక్రం అలీ, మేనేజర్ నర్సింహులు, టీఆర్ఎస్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, నాయకులు నర్రి కాశయ్య, బి. జగన్‌మోహన్ రెడ్డి, బి. రాజేశ్వర్ రెడ్డి, నల్లవెల్లి మురళీ, అబ్బవతి నర్సింహ, మోటుపల్లి శ్రీనివాస్, మున్సిపల్ సిబ్బంది, యువకులు పాల్గొన్నారు.

శామీర్‌పేట,మూడుచింతలపల్లి మండలంలో

శామీర్‌పేట, ఆగస్టు 11, ప్రభాతవార్త : స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురస్కరించుకుని ఫ్రీడమ్ రన్ కార్యక్రమాలు శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల్లో గురువారం ఉదయం నిర్వహించారు. శామీర్‌పేటలోని నల్సార్ చౌరస్తా నుంచి ఫ్రీడమ్ రన్ కె కార్యక్రమాన్ని నల్సార్ లా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొ.బాలకిష్టారెడ్డి పాల్గొని ప్రారంభించారు. పోలీసులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో రన్ కె కార్యక్రమాన్ని నిర్వహించారు. శామీర్‌పేటలో జరిగిన ఈ కార్యక్రమంలో నల్సార్ రిజిస్ట్రార్ బాలకిష్టారెడ్డితో పాటు శామీర్‌పేట పోలీస్ ఇన్స్పెక్టర్ సుధీర్‌కుమార్, ఎంపిపి డి. ఎల్లుబాయిబాబు, జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, ఉపసర్పంచు ఎన్.రమేశ్, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్, ఎంపిఓ సునిత, పంచాయతీ కార్యదర్శి శశికుమార్, పలువురు ఎస్ఐలు, సిబ్బంది, యువకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. అదే విధంగ మూడుచింతలపల్లి మండలంలో లక్ష్మాపూర్,మూడుచింతలపల్లిలో ఫ్రీడమ్ రన్ కె కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. దీనిలో డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మదుకర్‌రెడ్డి, ఎంపిపల్లి మండల తహసీల్దార్ రాజేశ్వర్‌రెడ్డి, ఇన్‌చార్జి ఎంపిడిఓ బి.రవి, సర్పంచులు జామ్ రవి, సింగం అంజనేయులు, మండల నాయకులు వి. మురళీగౌడ్, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నాగారంలో

నాగారం ఆగస్టు11,ప్రభాతవార్త : స్వతంత్ర్య భారత వజ్రోత్సవాలలో భాగంగా నాగారం మున్సిపల్ కమిషనర్ వాణిరెడ్డి నాయకులతో కలిసి ఫ్రీడమ్ 2కె రన్ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించారు.గురువారం ఉదయం రాంపల్లి ఎక్స్ రోడ్డు నుండి (రిలయన్స్ ట్రెండ్)ఆర్ఎల్ నగర్ వరకు ఫ్రీడమ్ రన్ కార్యక్రమం కొనసాగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఫ్రీడమ్ రన్ కార్యక్రమంలో నాగారం పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసినందుకు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ ,కౌన్సిలర్లు వెంకటరెడ్డి,బిజ్జ శ్రీనివాస్ గౌడ్,నగేష్ గౌడ్,సుర్వీ శ్రీనివాస్ గౌడ్,కౌకుంట్ల అనంతరెడ్డి,పంగ హరిబాబు,టిఆర్ఎస్ నాయకులు అన్నంరాజు, శ్రీనివాస్ ,మాజీ వార్డు సభ్యులు సాయినాథ్ గౌడ్,కృష్ణారెడ్డి, అన్నం రాజు,సురేష్,కో ఆప్షన్ సభ్యులు ఆదమ్ షఫి,మేనేజర్ చంద్రశేకర్,శానిటరీ ఇన్స్పెక్టర్ రాంరెడ్డి,మున్సిపల్ బిల్ కలెక్టర్లు,నాగారం సెరినిటి పాఠశాల కరస్పాండెంట్ నోముల జంగిరెడ్డి,ప్రధానోపాధ్యాయుడు సుబ్బారావు, ఉపాధ్యాయులు,విద్యార్థులు,వివిధ కాలనీ అసోసియేషన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘట్‌కేసర్‌లో ఫ్రీడంరన్ నిర్వహిస్తున్న చైర్‌పర్సన్ పావనిజంగయ్యయాదవ్, కమీషనర్ వసంత, కౌన్సిలర్లు, విద్యార్థులు

పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడలో స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా ఫ్రీడం రన్‌లో పాల్గొన్న చైర్మన్ బి. కొండల్ రెడ్డి తదితరులు.

శామీర్‌పేటలో నల్సార్ చౌరస్తాలో రన్‌కె ను ప్రారంభించిన నల్సార్ రిజిస్ట్రార్ బాలకిష్టారెడ్డి,పాల్గొన్న సిఐ, ఎంపిపి,జడ్పీటిసి,నాయకులు, తదితరులు

మూడుచింతలపల్లి మండలంలో రన్‌కె కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు

ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలో స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా ఫ్రీడంరన్ నిర్వహిస్తున్న మేడ్చల్ డీపీఓ రమణామూర్తి, ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, ఎంపిడిఓ అరుణ, సర్పంచ్ రమాదేవి, ఎంపిటిసి భాస్కర్‌రెడ్డి తదితరులు (ప్రభాతవార్త-ఘట్‌కేసర్)

నాగారంలో నిర్వహించిన ఫ్రీడం రన్‌లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు,కమిషన్ వాణిరెడ్డి,విద్యార్థులు,తదితరులు

విద్యార్థులకు నాణ్యత, ప్రమాణాలతో విద్యాభోధన

వెంకటాపూర్ ఏయూలో అనురాగ్‌సెట్‌లో ర్యాంకర్లకు అవార్డులు అందజేస్తున్న వీసీ రామచంద్రం తదితరులు

ఘట్‌కేసర్, ఆగష్టు 11, ప్రభాతవార్త: విద్యార్థులకు నిష్ణాతులైన అధ్యాపకులతో నాణ్యమైన విద్యను అందించడంలో అనురాగ్ విశ్వవిద్యాలయం ముందుందని ఏయూ ఉపకులపతి ఎస్. రామచంద్రం అన్నారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో గురువారం అనురాగ్‌సెట్-2022 టాప్ 10 ర్యాంకర్స్‌కు అవార్డులు ప్రధానం చేసి సన్మానం చేశారు. రాష్ట్రంలోని 8 ప్రధాన పట్టణాలోని 100 పైగా కళాశాలల్లో అసంవత్సరం అనురాగ్‌సెట్ నిర్వహించగా 17,000 మందికి పైగా విద్యార్థులు హాజరు అయ్యారని తెలిపారు. వీరిలో అర్హులైన 13,600 మంది విద్యార్థులకు ర్యాంకులు కేటాయించామని ఈనెల 11, 12 న క్యాంపస్‌లో కౌన్సిలింగ్‌కు పిలిచినట్లు తెలిపారు. ఏసెట్‌లో అర్హత కల్గిన మొదటి 500 మంది విద్యార్థులకు ప్రవేశాలు కల్పించి ఉచితంగా ల్యాప్‌టాప్ లను అందిస్తున్నామని మొదటి 10 ర్యాంకులు సాధించిన వారికి 100 శాతం ఫీజు రాయితీ ఉంటుందని 10 నుంచి 20 ర్యాంకులకు 50 శాతం రాయితీ, మిగతా వారికి 25 శాతం చొప్పున ఫీజు రాయితీ కల్పించినట్లు వీసీ వివరించారు. గత ఫిబ్రవరిలో వాగ్దానం చేసిన మేరకు ఏసెట్‌లో ఉత్తమ ర్యాంకర్లకు రూ.5.30 కోట్ల విలువైన మెరిట్ స్కాలర్‌షిప్‌లను యూనివర్సిటీ అందిస్తుందన్నారు. ఈసందర్భంగా వీసీ రామచంద్రం, రిజిస్ట్రార్ సమీన్‌ఫాతి మాల చేతుల మీదుగా అనురాగ్ సెట్ ఫలితాలను విడుదల చేశారు. ప్రతిభావంతులైన విద్యార్థులను వారు సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎగ్జామినేషన్స్ డీన్ ముత్తారెడ్డి, స్ట్రాటజీ, ప్లానింగ్ డైరక్టర్ అనురాగ్ పల్లా, స్ట్రాటజీ, అకాడమిక్ డైరక్టర్ కె.సుధీర్‌రెడ్డి, స్టూడెంట్స్ అఫైర్స్ డీన్ వి.శ్రీనివాస్‌రావు, అనురాగ్ సెట్ కన్వీనర్ మహిపతి శ్రీనివాస్‌రావు, కోకన్వీనర్ తారాసింగ్, విభాగాధిపతులు శ్రీనివాస్‌చలపతి, వసుధభక్షి, సికిందర్‌బాబా, చెన్నకేశ్ మల్లేశ తదితరులు పాల్గొన్నారు.

పిఎం దిష్టిబొమ్మను దగ్ధం

అలియాబాద్ చౌరస్తా వద్ద పిఎం దిష్టిబొమ్మను దగ్ధం చేసిన సిపిఐ నాయకులు

శామీర్‌పేట, ఆగస్టు 11, ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం తెస్తున్న విద్యుత్ సవరణ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ డిమాండ్ చేశారు. గురువారం రాష్ట్ర రైతుసంఘం పిలుపు మేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోధీ దిష్టిబొమ్మను రైతుసంఘం నాయకులు, సిపిఐ నాయకులు పాల్గొని దగ్ధం చేశారు. గురువారం శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ చౌరస్తా వద్ద రైతులకు మద్దతుగా సిపిఐ జిల్లా కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ పాల్గొని కేంద్ర ప్రభుత్వ చర్యలను ఖండించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నిమ్మల నర్సింహ్మ, కార్యదర్శి వెంకటరెడ్డి, జిల్లా గౌరవాధ్యక్షులు దశరథ, జిల్లా ఉపాధ్యక్షులు ఇ.నర్సింహ్మారెడ్డి, సిపిఐ మండలాల కార్యదర్శిలు వెంకటాచారి, టి.రాములుగౌడ్, నాయకులు ఎం.తిరుపతి, కె.శంకర్, కె.వెంకటేశ్వర్‌రావు, అంజనేయులు, భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

పేకాట ఆడుతున్న పదిమందిపై కేసు నమోదు

మర్పల్లి ఆగష్టు 11 ప్రభాతవార్త : మర్పల్లి మండలంలోని పట్లూర్ గ్రామశివారులో పేకాటా ఆడుతున్నా 10 మందిని మర్పల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్న సంఘటన గురువారం సాయంత్రం చోటుచేసుకుంది.మర్పల్లి యస్.ఐ రాజేంద్రప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం పట్లూర్ గ్రామశివారులో పేకాట ఆడుతున్నట్లు విశ్వనీయసమాచారం మెరకు పోలీసులు దాడిచేయగా పేకాట ఆడుతున్నా 10 మందిని అదుపులోకి తీసుకుని కేసునమోదు చేయడం జరిగిందనీ ఆయన తెలిపారు.వారి వద్ద నుండి 7 మోటార్ సైకిళ్లు,10 మొబైల్ ఫోన్లు, 11200 రూపాయల నగదును స్వాదీనంచేసకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సిపిఐ జిల్లా కార్యదర్శిగా సాయిలుగౌడ్ ఏకగ్రీవ ఎన్నిక

మేడ్చల్ జిల్లా సిపిఐ మహాసభల్లో మాట్లాడుతున్న జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్,పాల్

నందిగాలో ఫ్రీడం రన్‌లో పాల్గొన్న పోలీసులు,అధికారులు ప్రజాప్రతినిధులు ,యువజన సంఘాల సభ్యుల దృశ్యం

చేవెళ్లలో ఫ్రీడం ఫర్ రన్‌ను ప్రారంభిస్తున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

శంషాబాద్‌లో నిర్వహించిన ఫ్రీడం రన్‌లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు అధికారులు

ఫ్రీడమ్ రన్‌లో పాల్గొన్న షాబాద్ జడ్పీటీసీ, ఇన్స్పెక్టర్, తహసీల్దార్

ఫ్రీడం రన్ కార్యక్రమంలో పాల్గొన్న జెండాలను ప్రదర్శిస్తున్న

యాచారంలో ఫ్రీడమ్ రన్‌లో పాల్గొన్న ఎంపిపి, జడ్పీటీసి, తహసీల్దార్, ఎంపిడివో, విద్యార్థులు

ఫ్రీడమ్ రన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే.

ఫ్రీడం ర్యాలిలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు అధికారులు విద్యార్తులు

వజ్రోత్సవాల వేడుకలతో పండగ వాతావరణం

నందిగామ మండలంలో

నందిగామ ఆగస్టు11,ప్రభాతవార్త : దేశ స్వాతంత్ర్యం కోసం సర్వస్వాన్ని ధారపోసి ప్రాణాలకు సైతం వెనకాడకుండా పోరాటాలు చేసి జీవితాలను త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తి వారి త్యాగనిరతిని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన అవసరముందని జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ స్పష్టం చేశారు.75వ స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం నందిగామ నుండి అయ్యప్ప స్వామి దేవాలయం వరకు పాత జాతీయ రహదారిపై ఎంపిడిఓ బాల్ రెడ్డి,ఎస్సై ధనుంజయ్,నందిగామ సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి,అన్ని గ్రామాల ప్రజాప్రతినిధు,సర్పంచ్‌లతో కలిసి ఫ్రీడం రన్ నిర్వహించారు.ఈ ఫ్రీడం రన్‌లో సర్పంచ్‌లు గోవిందు అశోక్,ఎనుగోండ రమేష్ గౌడ్,ఉప సర్పంచ్‌లు మెక్కొండ కుమార్ గౌడ్,కాట్న శేఖర్,నందిగామ పోలీస్ స్టేషన్ ఎఎస్ఐ గోపాల్,చంద్రశేఖర్,మహేశ్,కానిస్టేబుళ్లు శంకరయ్య,విజయ్,రాజేందర్,బాలక్రిష్ణ,గోవర్ధన్,వెంకటయ్య ,శ్రీకాంత్,నరేష్,బాను ప్రకాష్,ప్రేం కుమార్, రమేష్, ఖదిర్,సంతోష్ కుమార్,శ్రీరాములు,యాదయ్య,నాయకులు తప్పుడు నర్సింహ్మ,జాంగారి రాములు,దాసరి, శ్రీశైలం, యాదవ్,యువజన సంఘాల నాయకులు,పాల్గొన్నారు.

చేవెళ్ల మండలంలో

చేవెళ్ల, ఆగస్టు 11, ప్రభాతవార్త : తెలంగాణలోని ప్రతి ఒక్కరిలో జాతీయ భావంను అలవర్చుకోవాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య సూచించారు.75వ స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా గురువారం చేవెళ్ల ఎసిపి రవీందర్ రెడ్డి, సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ-1 అబ్దుల్ అయ్యూం,ఎస్ఐ-2 ప్రదీప్‌కుమార్‌ల ఆధ్వర్యంలో చేవెళ్ల బస్ స్టాండ్ నుండి షాబాద్‌క్రాస్ రోడ్డు వరకు ఫ్రీడం ఫర్ రన్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ జాతీయ వాదం ఏ ఒక్కరిది కాదని, భారత దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరు దేశ భక్తిని పెంపొందించుకోవాలన్నారు. స్వేచ్ఛ స్వాతంత్ర్యంతో కూడిన రాజ్యంగంను మనందరికి అందించిన మహానుబావుడు అంబేద్కర్ అన్నారు.ప్రతి ఒక్కరు దేశ భక్తితో ముందుకుసాగాలన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల అర్డిఓ వేణుమాదవరావు,చేవెళ్ల ఎసిపి రవీందర్ రెడ్డి, సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ-1 అబ్దుల్ అయ్యూం,ఎస్ఐ-2 ప్రదీప్‌కుమార్‌ల డిసిఎంఎస్ చైర్మన్ క్రిష్ణా రెడ్డి, ఎంపిపి మల్గారి విజయలక్ష్మి, జడ్పిటిసి మర్పల్లి మాలతీ, వైస్ ఎంపిపి శివప్రసాద్,చేవెళ్ల సర్పంచ్ బండారు శైలజ, మండల పార్టీ అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, నాయకు లు మర్పిల్లి క్రిష్ణారెడ్డి, మల్గారి రమణారెడ్డి, రంగారెడ్డి, వీరస్వామి, నర్సింలు, శ్రీకాంత్‌ముదిరాజ్, సర్పంచులు సురేందర్, మోహన్‌రెడ్డి, దేవర క్రిష్ణారెడ్డి, తలారం నర్సింలు, నాగార్జు నరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శంషాబాద్ మండలంలో

శంషాబాద్ ఆగస్టు11,ప్రభాతవార్త : భారత స్వాతంత్ర వజ్రోత్సవాల సందర్భంగా గురువారం శంషాబాద్‌లో ఫ్రీడం రన్ నిర్వహించారు.శంషాబాద్ ఆర్‌జిఐ,రూరల్ పోలీస్ అధికారులతో పాటు మున్సిపల్ ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు.శంషాబాద్ ఎసిపి భాస్కర్ గౌడ్ జెండా ఊపి ఫ్రీడం రన్ ప్రారంభించారు.గురువారం ఉదయం జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ కాలేజీల విద్యార్థులు ,కౌన్సిలర్లు, యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.విదేశీ పాలన ఉండే విముక్తి కలిగించి 75 ఏళ్ల స్వేచ్ఛ భారతంలో రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న మనందరం దేశభక్తిని అలమర్చుకోవాలని సూచించారు.స్వాతంత్రం కోసం పోరాటి ప్రాణాలను త్యాగం చేసిన వారి స్మరించుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్‌జీఐ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను సుష్మామహేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్,కౌన్సిలర్లు మేకల వెంకటేష్ ముదిరాజ్,పుష్పలత బుచ్చిరెడ్డి,అమృత సుధాకర్ రెడ్డి, మున్సిపల్ ఏఈ నరేష్,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్,అనిల్ నగర దీపికలు తదితరులు పాల్గొన్నారు.

షాబాద్ మండలంలో

షాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త : సమాజంలో కుల, మత, జాతి వర్గ విబేదాలను విడనాడినప్పుడే శాంతి, సామరస్యం వెల్లివిరిస్తాయని షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి, ఇన్స్పెక్టర్ ఆశోక్, తహసీల్దార్ సైదులుగౌడ్ తెలిపారు. 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఫ్రీడమ్ రన్ కార్యక్రమాన్ని మండల కేంద్రం నుంచి సంకేపల్లిగూడ వరకు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ఎందరో త్యాగధనుల త్యాగనిరతో స్వాతంత్ర్యాన్ని సాధించామని, ఈ ఫలాలను అందుకునేందుకు ప్రతి ఒక్కరు బాధ్యతయుతంగా దేశభక్తితో ముందుకు రావాలని కోరారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ జడల లక్ష్మి, ఎంపీడీవో అనురాధ, డిప్యూటీ తహసీల్దార్ క్రాంతికుమార్, ఏపీవో వీరాసింగ్, విద్యావేత్త మల్లారెడ్డి, సర్పంచులు సుబ్రమణ్యేశ్వరీ, దర్శన్, నాయకులు వెంకట్ యాదవ్, రాజేందర్‌రెడ్డి, ఖాన్, విద్యార్థులు ఉన్నారు.

ఆమనగల్లు మండలంలో

ఆమనగల్లు, ఆగస్టు11, ప్రభాతవార్త: ఆమనగల్లు పట్టణంలో గురువారం ఫ్రీడం రన్ కార్యక్రమం ప్రజలను పులకించేలా చేసింది. వజ్రోత్సవ స్వతంత్ర్య వేడుకలు పురష్కరించుకుని స్థానిక సిఐ జాల ఉపేందర్ ఆధ్వర్యంలో ఫ్రీడం రన్ నిర్వహించారు. రన్‌లో వివిధ వర్గాల ప్రజలు స్వచ్ఛంధంగా పాల్గొని జాతీయ జెండాల ప్రదర్శన చేశారు. ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలల విద్యార్థులు, వివిధ వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో కార్యక్రమం జెండా పండుగను తలపించింది. పట్టణంలోని పుర వీధులతోపాటు హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై జాతీయ జెండాలను చేతబట్టి భారీ ర్యాలీ నిర్వహించారు. తహశీల్దార్ పాండునాయక్, ఎస్సై ధర్మేశ్, ఎంపిఓ శ్రీలత, జడ్పిటిసి అనురాధపత్య నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ తోట గిరియాదవ్, మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్యతోపాటు సంఘ సేవకులు పాపిశెట్టి రాము, శృతిలయ కల్చరల్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు దార్ల చిత్తరంజన్, సలహాదారులు వల్లభదాసు తిరుపతయ్యగౌడ్‌తోపాటు వందలాది విద్యార్థులు హాజరైనారు. ఫ్రీడం ర్యాలీలో విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధులకు నివాళిగా నినాదాలు చేశారు. దీంతో జాతీయ రహదారి సమరయోధుల నామస్మరణతో మారుమ్రోగింది. కాగా ర్యాలీలో భారీగా జాతీయ జెండాలను ప్రదర్శించడంతో ఎటు చూసిన త్రివర్ణ పతాకం రెపరెపలాడి అందరిని తన్మయంలో ముంచెత్తింది. కార్యక్రమంలో కృష్ణానాయక్, ఎంగలి ప్రసాద్, మల్లేశ్, రమేశ్, శంకర్, జెనిగల గిరియాదవ్, దుడ్డు కృష్ణయాదవ్, తల్లోజు విజయ్‌కృష్ణ, శ్రీశైలంయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

యాచారం మండలంలో

యాచారం, ఆగస్టు 11 ప్రభాతవార్త : స్వాతంత్ర్యం వచ్చి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వజ్రోత్సవ వారోత్సవాల్లో భాగంగా గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద నుండి నిర్వహించిన ఫ్రీడమ్ రన్ విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొప్పు సుకన్య భాష, జడ్పీటీసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, ఎంపిడివో విజయలక్ష్మి, ఎంపీవో ఉమారాణి, సిఐ లింగయ్య, ఎపీవో లింగయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. 75 వసంతాల ఆకారంలో విద్యార్థుల ద్వారా మొక్కలు నాటే కార్యక్రమాన్ని కూడా చేపట్టారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామపంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

షాద్‌నగర్ మండలంలో

షాద్‌నగర్, ఆగస్టు 11, (ప్రభాతవార్త) : స్వాతంత్ర్యం వజ్రోత్సవాల్లో భాగంగా ప్రతి గ్రామంలో, ప్రతి వాడలో నిర్వహిస్తున్న కార్యక్రమాలతో పండగ వాతావరణం నెలకొందని, నేటి యువతలో స్వాతంత్ర్య స్ఫూర్తిని కలిగిస్తుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపు మేరకు 15 రోజుల పాటు జరిగే వజ్రోత్సవాల్లో భాగంగా గురువారం షాద్‌నగర్ మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో ఫ్రీడమ్ రన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ హాజరై జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మున్సిపల్ కార్యాలయం నుంచి పట్టణ పురవీధుల వెంట ఫ్రీడమ్ రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మాట్లాడుతూ... మహనీయుల పోరాట స్ఫూర్తి ఎంతో గొప్పదని, శాంతియుతంగా పోరాటి భారతదేశానికి స్వాంత్ర్యం తీసుకువచ్చారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎసీపీ కుశాల్కర్, సీఐ నవీన్ కుమార్, ట్రాఫిక్ సీఐ శ్రీశైలం, మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ నటరాజన్, ఎంపీడీఓ వినయ్‌కుమార్, మున్సిపల్ కమీషనర్ జయంత్‌కుమార్, కౌన్సిలర్లు ఈశ్వర్‌రాజు, చింటూ, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కడ్తాల్ మండలంలో

కడ్తాల్, అగస్టు 11,ప్రభాతవార్త : భారత స్వాతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేసి జాతి సమైక్యతను చాటుకోవాలన్ని సర్పంచ్ గుడురు లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. గురువారం కడ్తాల్ పట్టణంలో ఫ్రీడం రన్ ర్యాలీని విద్యార్థులతో కలిసి తహసీల్దార్ మహేందర్‌రెడ్డి, ఎంపీడీవో రామకృష్ణ, ఎస్ఐ హరిశంకర్‌గౌడ్, సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి ప్రారంబించారు.

సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన

తలకొండపల్లి ఆగస్టు11,ప్రభాతవార్త : తలకొండపల్లి మండల పరిధిలోని వెంకటరావుపేట గ్రామంలో మంజూరైన జడ్పి నిధులతో సిసి రోడ్డు పనులకు సర్పంచ్ హైమావత్ రమిష్,ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్‌తో జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పనుల నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు.అనంతరం సర్పంచ్ హైమవతి రమేష్‌లకు 5లక్షల రూపాయల పోస్టింగ్ పత్రాన్ని జడ్పిటిసి అందజేశారు. అదే విధంగా గ్రామంలో పర్యటిస్తూ నిరుపేద కుటుంబానికి చెందిన ఇండ్లు లేని వారికి 50కుటుంబాలకు పూర్తి ఇల్లు కట్టిస్తానని జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్,మాజీ ఎంపిపి లక్ష్మీదేవి రఘురాములు,సర్పంచ్ సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్,వైస్ పిఎంసి శ్రీనివాస్ రెడ్డి,వెంకట్రావుపేట్ సర్పంచ్ హైమావతి రమేష్,ఉప సర్పంచ్ రవి,సర్పంచ్ లలితా జ్యోతయ్య,వివిధ గ్రామాల సర్పంచ్‌లు,ఎంపిటిసిలు,సింగిల్ విండో డైరెక్టర్లు వార్డు మెంబర్లు, నాయకులు,పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

తలకొండపల్లి ఆగస్టు11,ప్రభాతవార్త : తలకొండపల్లి మండల పరిధిలోని చీపునుంతల గ్రామానికి చెందిన వంకూరి ఎల్లమ్మ ఆకస్మాత్తుగా మరణించారు.ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుజ్జుల మహేష్ మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయంగా 3వేల రూపాయలను అందజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పెంటయ్య,కృష్ణయ్య,జంగయ్య,చెవిటి జంగయ్య,మాజీ ఉప సర్పంచ్ ,చెన్నకేశవులు,శివ సాయినాథ్, శివ, తదితరులు పాల్గొన్నారు.

హమిదుల్లా నగర్‌లో మొక్కలు నాటిన సర్పంచ్,అధికారులు

మొక్కలు నాటుతున్న సర్పంచ్,అధికారులు

శంషాబాద్ ఆగస్టు11,ప్రభాతవార్త : నగరంలోని షేక్‌పేట్‌కు చెందిన సిఆర్‌డిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ దామోదర్ సింగ్ హమీదుల్లా నగర్ సర్పంచ్ పట్టెల సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం మొక్కలు నాటారు.ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా పాఠశాల విద్యార్థులతో కలిసి గ్రామంలో 250మొక్కలను నాటారు.స్వతంత్ర దినోత్సవాల వేడుకల్లో పాల్గొనడం తమకు ఎంతో గర్వకారణంగా ఉన్నదని సర్పంచ్ పట్టెల సతీష్ యాదవ్ ,సిఆర్‌డిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ దామదర్ సింగ్ పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటడంతో పాటు ప్రతి ఇంటిపై త్రివర్ణ పతకాన్ని ఎగురవేయాలని వారు సూచించారు.త్రివర్ణ పథకాన్ని ఎగురవేసి గర్వంగా ఫీల్ అవ్వాలని సూచించారు.కార్యక్రమంలో సిఆర్‌డి ఎఫ్ ఇన్స్పెక్టర్ యోగేష్ కుమార్,ఎస్సై గౌతమ్ కుమార్, కార్య దర్శి రవి కాంత్ రెడ్డి,రవీందర్ నాయక్,బీమ్లా పంచాయతి సర్పంచ్ మాధవి సభ్యులు పరమేష్ మౌనిక సురేందర్,ప్రమీల,శారద, ఓం రెడ్డి, కలియుముద్దీన్,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దేవులప ల్లి శ్రీనివాస్,స్థానిక నాయకులు బైకనీ యాదయ్య,మల్లారెడ్డి, పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి పేదలకు వరం

లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న జడ్పీటీసీ

షాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త : సీఎం సహాయనిధి నిరుపేదలకు వరంలాంటిదని షాబాద్ జడ్పీటీసీ అవినాష్‌రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని అంతారం, బోడంపహాడ్, గొళ్లూర్‌గూడ, నాగర్‌గూడ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు రూ.6లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరంలాంటిదన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లారెడ్డి, ఎంపీటీసీ మధుకర్‌రెడ్డి, సర్పంచ్ దర్శన్, ఉపసర్పంచ్ రాజేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఇక్వాయ్ బిజినెస్ స్కూల్‌లో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

షాబాద్, ఆగస్టు 11, ప్రభాతవార్త : 75సంవత్సరాల స్వాతంత్ర్యం వేడుకలను పురస్కరించుకుని ఆజాది కా అమృత్ మహోత్సవ్ శంకర్‌పల్లిలోని ఇక్వాయ్ బిజినెస్ స్కూల్ ఫౌండేషన్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్‌లో ఘనంగా నిర్వహించారు. బిన్నత్వంలో ఏకత్వంగా ఈ వేడుకలను ఏర్పాటు చేశారు. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు ఆయా రాష్ట్ర సంప్రదాయాలు, సంస్కృతికి సంబంధించిన నృత్యా ప్రదర్శనలు చేశారు. స్టూడెంట్ యాక్టివిటీస్ కోఆర్డినేటర్ ప్రొ.మాధవి గరికపర్తి మాట్లాడుతూ.... ఇక్వాయ్ బిజినెస్ స్కూల్ హైదరాబాద్ అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల విద్యార్థులతో మినీ-ఇండియా మరిందన్నారు. మన దేశం యొక్క గొప్ప సాంస్కృతిఇక వారసత్వాన్ని చూపించడానికి మాకు సహాయపడుతుందన్నారు. ఈకార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సమ్మె చేస్తున్న వీఆర్ఎలకు ఆర్థిక సాయం

శంషాబాద్ ఆగస్టు11,ప్రభాతవార్త : గత పది రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న వీఆర్ఎలకు బిజెపి ఓబిసి సెల్ జిల్లా కార్యదర్శి నాన్నవాళ్ల కుమార్ యాదవ్ సంఘీబావం తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు.రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఎలను చిన్నచూపు చూస్తూ వారి సమస్యలను పట్టించుకోకుండా మొండి వైఖరితో వ్యవహరిస్తున్నదని ఆరోపిస్తూ గత కొన్ని రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తున్న వీఆర్ఎలను కుమార్ యాదవ్ గురువారం కలిసి సంఘీబావం తెలిపారు.వీఆర్ఎల సమస్యలను పరిష్కరిస్తామని సాక్షాత్తు అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటించినప్పటికి అవి ఇంతవరకు అమలు కాకపోవడం పట్ల కుమార్ యాదవ్ ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న వెంటనే భేషరతుగా వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.సమ్మెలో విఆర్ఎల సంఘం ప్రతినిధులు రాజేష్, మల్లేష్, భిక్షపతి,తదితరులు పాల్గొన్నారు.

విఆర్ఎలకు ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

దివ్యాంగురాలికి కిట్ అందజేత

తలకొండపల్లి ఆగస్టు11,ప్రభాతవార్త : తలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయంలో గట్టుఇప్పలపల్లి గ్రామానికి చెందిన కల్యాణ్ కర్ స్వప్న దివ్యాంగురాలికి న్యూట్రికిట్‌ను ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్ అందజేశారు.ఈ కిట్‌లో గోదుములు,కర్జూరాలు,న్యూట్రి బిస్కెట్,నెయ్యి ,ఐరన్ సిరఫ్,విటమిన్ బి6,విటమిన్ డి3 టాబ్లెట్స్ ఉన్నాయని ఎంపిపి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిడిపివో సక్కుబాయి,సూపర్‌వైజర్ శమంత, బాలమణి,తదితరులు పాల్గొన్నారు.

జాతీయ జెండాల పంపిణీ

తలకొండపల్లి ఆగస్టు11,ప్రభాతవార్త : తలకొండపల్లి మండలంలోని వెల్జాల్ గ్రామంలో 75వ.స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని సిఎం కెసిఆర్ పిలుపు మేరకు టిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ యాదవ్ ఆదేశాలతో ప్రభుత్వం ఇచ్చిన జాతీయ జెండాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.అనంతరం గ్రామంలో మొక్కలు నాటారు.ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని యువతకు, గ్రామస్తులకు పిలుపునిచ్చారు.అనంతరం యువకులకు 2కె రన్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కో ఆప్షన్ మూజీబుర్ రహేమాన్,ఉప సర్పంచ్ అజిజ్,కార్యదర్శి శరత్,వార్డు సభ్యుడు యాదయ్య,ఉపాధ్యాయులు జగదీశ్వర్ ,పరమేష్,నాయకులు దస్తగిరి,గిరి,రాజు,బాల కుమార్ గౌడ్, మల్లేష్,శేఖర్,బాల రాజ్,చెన్నకేశవులు, ఆశావర్కర్స్, సరస్వతి,కవిత,అంగన్‌వాడీ టీచర్లు,నస్రీన్ బేగం,భూషణమ్మ,మంగమ్మ,కల్పన ,కారోబార్ రవి,చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటిపై త్రీవరణ పతకాన్ని ఎగురవేయాలి : వెంకటేష్

స్వాతంత్ర్య వచ్చి 75 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా మండల కేంద్రంలో 2కె రన్ నిర్వహించారు.విద్యార్థులతో పాటు జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ 2కె రన్‌లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్, ఉపాధ్యాయులు ,పోలీసు అధికారులు ఎస్ వెంకటేష్,రెవిన్యూ అధికారులు, ఎంఆర్ఓ శ్రీనివాస్,ఎంపిడివో రాఘువులు,సెక్రటరీ రాఘవేందర్,సర్పంచ్ లలిత జ్యోతయ్య,ఉప సర్పంచ్ అనిల్,వార్డు మెంబర్,తదితరులు పాల్గొన్నారు.

వజ్రోత్సవ వేడుకల్లో...వనమహోత్సవం

నందిగామ ఆగస్టు 11 ప్రభాతవార్త : సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రాణ వాయువునిచ్చే మొక్కలు నాటి సంరక్షించాలని నందిగామ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామయ్య పిలుపునిచ్చారు.స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా నందిగామ కొత్త పోలీస్ స్టేషన్ ఆవరణలో సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి,ఎస్సై ధనుంజయ్‌లతో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ...భవిష్యత్ సమాజానికి సమతుల్యత పర్యావరణం అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు.ఈ వనమహోత్సవంలో ఉప సర్పంచ్ మెక్కొండ కుమార్ గౌడ్,విద్యాకమిటీ చైర్మన్ జాంగారి రాములు,కానిస్టేబుళ్లు శంకరయ్య,విజయ్,ప్రేంకుమార్,భాను ప్రకాశ్,సంతోష్, శ్రీకాంత్, నరేష్, రాజేందర్,విద్యార్థులు ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నందిగామ కొత్త పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటుతున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ ,సర్పంచ్ తదితరులు

అసెంబ్లీ సాక్షిగా ఇచ్చినహామీ కనుమరుగైంది : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

మొయినాబాద్ అగస్టు 11, ప్రభాతవార్త : కుట్ర పూరితంగానే వీఆర్‌వో వ్యవస్థను ముఖ్యమంత్రి చెంద్రశేఖర్ రావు, పక్క పథకంతోనే రద్దుచేశారాని వీఆర్ఎ ల జీవితాలతో కేసిఆర్ చలగాటం అడుతున్నారని బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. బుదవారం రంగారెడ్డి జిల్లా వీఆర్ఎల జేయసి నాయకులు హైద్రాబాద్‌లోని బిఎస్పి పార్టీ ఆపీసులో బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేసి వీఆర్ఏలకు మద్దతు తెలిపాలని కోరారు, వీఆర్ఏల ను ఉద్దేశించి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కల్వకుంట్ల చెంద్రశేఖర్ రావు కుట్రపూరితంగానే వీఆర్‌వో వ్యవస్థను రద్దుచేసి వెంటనే అడగకుండానే వీఆర్ఏలకు అసెంబ్లి సాక్షిగా హమిఇచ్చి వారితో లక్షల రూపాయలు కర్చుపెట్టించి పాలబీపేకాలు చేయించుకోని ఈ రోజు వీఆర్ఏలు దీక్షలు చేస్తుంటే పారిపోయి ఫామ్‌హౌస్ పడుకున్నాడన్నారు, వీఆర్ఏలు అడుగుతున్న పేస్కేల్, వారసత్వ ఉద్యోగాలు, న్యాయమైన డిమాండ్ను ప్రభుత్వం వెంటనే అమోదించి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు, తెలంగాణ లో బహుజన రాజ్యం ఏర్పాటైన వెంటనే వీఆర్‌వో వ్యవస్థను ఎర్పాటు చేసి, ధరణి వ్యవస్థను రద్దుచేసి వీఆర్ఏల డిమాండ్లను నిరవేరుస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా వీఆర్ఏ జెఏసి అదనయక్షుడు మహేందర్ ముదిరాజ్, మరియు మండల వీఆర్ఏ జెఏసి అద్యక్షులు తధితరులు పాల్గోన్నారు,

వీఆర్ఏల దీక్షకు తహశీల్దార్, రెవెన్యూ అధికారులు మద్దతు

వీఆర్ఏలు గత 18 రోజుల నుండి చేస్తున్న నిరువధిక దీక్షలకు మద్దత

అర్ధాంతరంగ ముగిసిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

శామీర్‌పేట, ఆగస్టు 11, ప్రభాతవార్త

శామీర్‌పేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం అర్ధాంతరంగానే ముగిసింది. మొక్కుబడిగా, నామమాత్రంగ జరిగింది. సర్వసభ్య సమావేశం ఎజెండా ప్రకారం అన్ని అంశాలపై చర్చ జరగకుండానే కొన్నింటిపైనే చర్చించి మధ్యలోనే ముగించారు. గురువారం ఉదయం శామీర్‌పేట మండల పరిషత్ అధ్యక్షురాలు డి.ఎల్లుబాయిబాబు అధ్యక్షతన జరిగింది. బొమ్మరాసిపేట్ పంచాయతీ కార్యదర్శిపై ఎన్నిసార్లు ఫిర్యాదులు చేస్తున్నా అధికారులు చర్యలు తీసుకోవటం లేదని ఎంపిటిసి సభ్యురాలు ఎస్.ఇందిర ఆందోళన వ్యక్తం చేశారు. ఎంపిఓ సునితను, ఎంపిడిఓ జి.వాణిని ను ఆమె ప్రశ్నిస్తూ ఎంపిటిసలకు విలువలు లేవా తాము ఎన్ని సార్లు చెప్పినా అధికారులు పట్టించుకోక పోవటం పట్ల ఎంపిటిసిలు ఎస్.ఇందిర, డి.సాయిబాబు, కోఆప్షన్‌సభ్యులు ఎండి ముజీబ్‌లు ఆందోళన వ్యక్తం చేశారు. మీరు పట్టించుకోరు, పై అధికారులు చర్యలు తీసుకోరు ఇదేమిటని వారు ప్రశ్నించారు. ఎంపిఓ సునిత తాము డిపిఓకు గతంలో నివేధికలు ఇచ్చామని పై అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఇదేమి పరిస్థితి అని ఎంపిటిసిలు ఎంపిడిఓ జి.వాణిని ప్రశ్నించగా తమ పరిధిలో బదిలీలు లేవని అన్నారు. పై అధికారులు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రొటోకాల్ కూడ పాటించటం లేదని, జిల్లా స్థాయి అధికారులు సందర్శించినపుడు కనీసం సమాచారం ఇవ్వటం లేదని ఎంపిటిలు,కోఆప్షన్‌సభ్యులు

శామీర్‌పేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు,పాల్గొన్న జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, ఎంపిడిఓ జి.వాణి, వైస్‌ఎంపిపి సుజాత, తదితరులు

పేర్కొన్నారు. జిల్లా పరిషత్‌లో పంచాయతీ కార్యదర్శి విషయంపై చర్చిస్తానని మండల జడ్పీటిసి ఎం.అనితలాలయ్య పేర్కొన్నారు. ఎంపిటిసిలు ఇచ్చిన ఫిర్యాదులకు విలువ లేదు పట్టించుకోరూ అంటూ సభ నుంచి వెళుతున్నట్లు ఎంపిటిసి ఇందిర చెప్పి వెళ్లిపోయారు. ఆమెతో పాటు ఎంపిటిసి డి.సాయిబాబు, కోఆప్షన్ ముజీబ్ కూడ సభ నుంచి వెళ్లిపోయారు. అంతకు ముందే పలువురు ఎంపిటిసిలు వచ్చి వెళ్లిపోవటం జరిగింది. ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు కూడ స్పందిస్తూ ఎంపిటిసిలు ఫిర్యాదులు చేస్తే అధికారులు స్పందించటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 8వ తేదీ నుంచి 22వరకు స్వతంత్ర భారత వజ్రోత్సవాలు

-మొక్కుబడిగా,నామమాత్రంగ జరిగిన వైనం
-ఎంపిటిసిలు హాజరైనా మధ్యలోనే వెళ్లిపోయిన వైనం
-సర్పంచులు సైతం సగం మంది మధ్యమధ్యలో పాల్గొన్న పరిస్థితి
-ప్రజాప్రతినిధుల,అధికారుల హాజరు సంఖ్య తక్కువే..?

వివిధ కార్యక్రమాలు నిర్వహించటం, దీనిలో ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామాల ప్రజలు పాల్గొనటం జరుగుతుందని ఎంపిడిఓ జి.వాణి పేర్కొన్నారు. ఇక మండల పరిషత్ సర్వసభ్య సమావేశంకు వచ్చిన ఎంపిటిసిలు, కోఆప్షన్ సభ్యులు మధ్య మధ్యలోనే వరసబట్టి సభ నుంచి ఒకొక్కరు వెళ్లిపోవటం, సర్పంచులు కూడ నలుగురు వై.సుజాత, డి.భాస్కర్, వి.బాలమణి, ఎస్.మోహన్‌రెడ్డిలు మాత్రమే హాజరు అయ్యారు. వివిధ శాఖల అధికారుల హాజరు కూడ తక్కువగానే ఉంది. అయితే ఎంపిటిసిలు సభలో ఎవరు లేకపోవటంతో ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు ఎంపిటిసిలు మెజార్టీ సభ్యులు వచ్చినప్పటికీ మధ్య,మధ్యలోనే వరుసగ వెళ్లిపోయినందున సర్వసభ్య సమావేశంను ముగిస్తున్నట్లు ప్రకటించి ఆమె కూడ వెళ్లటం జరిగింది. సమావేశ హాల్‌లో ఇక జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, వైస్‌ఎంపిపి సుజాత, ఎంపిడిఓ జి.వాణి, కొందరు అధికారులు మాత్రమే ఉండి తరువాత వెళ్లారు. అయితే అధికారుల హాజరు సంఖ్య కూడ తక్కువగానే ఉంది. దీనిలో ఎంపిఓ సునిత, ఎంఇఓ వసంతకుమారి, ఆర్ ఐ కుమార్, మరి కొందరు పలువురు అధికారులు,కొందరు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఇంటింటిపై జాతీయ జెండా ఎగురవేయాలి

-బిజెపి మండల అధ్యక్షుడు బందయ్యా

చౌడపూర్ ఆగస్టు11,ప్రభాతవార్త : స్వాతంత్ర ఉద్యమంలో పోరాడి, అమరులైన మహనీయుల త్యాగాలను గుర్తు చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఆజాది కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా అభియాన్‌లో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని మండల బిజెపి అధ్యక్షుడు బందయ్య అన్నారు. స్వతంత్ర వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 13,14,15 రోజులలో ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి,స్వాతంత్ర సమరయోధుల జీవితాలను స్ఫూర్తి పొందాలని బందయ్యా అన్నారు.మండల కేంద్రంలో ఇంటింటికి జాతీయ జెండాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో నాగవేణి,గ్రామ సెక్రటరీ రాజిరెడ్డి,ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్,ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు కుమ్మరి వెంకటేశ ం,యువ మోర్చా అధ్యక్షుడు శరత్,ఎస్టి మోర్చా మండల అధ్యక్షుడు భరత్,బిజెపి సీనియర్ నాయకులు జనార్ధన్ ,సునీల్ శ్రీనివాస్‌లు,హనుమంతు,రమేష్,వెంకటేష్,చించేటి రాజశేఖర్,శివప్రసాద్,నరేష్,కావలి శ్రీను,రాము పాల్గొన్నారు.

విద్యతో పాటు క్రీడల్లో ప్రోత్సహించాలి: ఖయ్యూమ్

ఘట్‌కేసర్ ఉర్దూమీడియం పాఠశాలకు క్రీడాసామాగ్రి అందజేస్తున్న సామాజిక కార్యకర్త అబ్దుల్‌ఖయ్యూమ్

ఘట్‌కేసర్, ఆగష్టు 11, ప్రభాతవార్త:

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సామాజిక ఆర్గనైజర్ ఎం.అబ్దుల్‌ఖయ్యూమ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఉర్దూ మీడియమ్ పాఠశాలకు గురువారం ఆయన క్రీడాసామాగ్రి అందజేశారు. ఉర్దూమీడియం ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆడుకోవడానికి పరికరాలు లేకపోవడంతో వారి కోసం ఖయ్యూమ్ వివిధ క్రీడా సామాగ్రిని వితరణ చేశారు. విద్యార్థులను చదువు, క్రీడల్లో ప్రోత్సహించాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మమత, ఉపాధ్యాయురాలు ఆతుఫా, నాయకులు హబిబుద్దిన్, రఫయుద్దిన్, జావిద్‌సల్మాన్, మహ్మద్ అబ్దుల్‌ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

నిషేధిత గుట్కాలను పట్టి వదిలేసిన పోలీసులు

బషీరాబాద్,ఆగష్టు 11,ప్రభాతవార్త:

బుధవారం రాత్రి సమయంలో గుట్కా ప్యాకెట్లను తీసుకెళ్తున్న దామర్చెడ్ గ్రామానికి చెందిన కటికే నర్సింజి ని బషీరాబాద్ పోలీసులు పట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ విషయంపై గ్రామ సర్పంచ్ ఫోన్ చేయడంతో పోలీసులు వదిలేసినట్లు విశ్వాసనీయ సమాచారం.దీనిపై బషీరాబాద్ ఎస్ఐ అన్వేష్ రెడ్డిని వివరణ కోరగా 7గుట్కా ప్యాకెట్‌లు లభించటంతో వదిలేశామన్నారు.ఇదిలా ఉండగా జూన్ చివరి వారంలో నాలుగు గుట్కా ప్యాకెట్‌లు తీసుకెళ్తున్న ఓ వ్యక్తిని పట్టుకొని కేసు నమోదు చేయాగ,ఏడు నిషేదిత గుట్కా ప్యాకెట్‌లు తీసుకెళ్తున్న వ్యక్తిని వదిలిపెట్టడం విశేషం.

వీఆర్‌ఏ కుటుంబానికి ఆర్థిక సహాయం

కొడంగల్,ఆగష్టు 11ప్రభాతవార్త : వికారాబాద్ జిల్లా ధారూర్ మండల పరిధిలోని తరిగోపుల వీఆర్‌ఏ వెంకటయ్య కుటుంబానికి కొడంగల్ మండల వీఆర్‌ఏల సంఘం తరపున ఆర్థిక సహాయం అందజేశారు.వీఆర్‌ఏల సమస్యల సాధన కోసం నిరవధిక సమ్మేలో పాల్గొన్న వీఆర్‌ఏ వెంకటయ్య మృతిచెందడంతో గురువారం వీఆర్‌ఏల సంఘం జిల్లా కోకన్వీనర్ టీ.గోపాల్ అధ్వర్యంలో మండల పరిధిలోని వివిధ గ్రామాల వీఆర్‌ఏలు తరగోపుల గ్రామానికి తరలివెళ్ళి మృతుడు వెంకటయ్య కుటుంబాన్ని పరామర్శించి పోగు చేసిన రూ.4200 స్వంత డబ్బులను ఆయన కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతు పేస్కేల్ జీఓ వస్తుందో లేదో అనే సందేహంతో వెంకటయ్య గుండెపోటుతో మృతిచెందాడని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వీఆర్‌ఏల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించడంతో పాటు మృతిచెందిన వీఆర్‌ఏల వెంకటయ్య కుటుంబాన్ని అదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మండల వీఆర్‌ఏలు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అందరికీ అవగాహన కల్పించాలి : జిల్లా కలెక్టర్ నిఖిల

వికారాబాద్, ఆగష్టు 11, ప్రభాతవార్త : సైబర్ నేరాల పట్ల అందరికి అవగాహన కల్పించి ప్రజల సొమ్ముకు భద్రత కలిగించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ నిఖిల అన్నారు. గురువారం పట్టణంలోని గౌలికార్ ఫంక్షన్ హాల్లో జిల్లా ఎస్పీ కోటిరెడ్డి ఆధ్వర్యంలో సైబర్ కాంగ్రెస్ ఫైనలే అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా జిల్లా కలెక్టర్ నిఖిల హాజరై ప్రసంగించారు. సైబర్ కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా గత సంవత్సరం నుంచి విద్యార్థులు శిక్షణ తీసుకోవడం జరుగుతుందని, రాబోయే రోజుల్లో సైబర్ నేరాలు ఎక్కువ అయ్యే అవకాశం ఉన్నందున ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడుతాయని తెలిపారు. పాత రోజుల్లో దోపిడీలు, దొంగతనాలు జరిగేవని, ప్రస్తుత కాలంలో స్మార్ట్‌గా ఇంటర్నెట్ ఉపయోగించుకుని సైబర్ నేరగాళ్ళు ప్రజల సొమ్మును దోచుకుంటున్నారని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న విషయాలను ప్రజలకు తెలియజేసేందుకు కృషి చేయాలని సూచించారు. జిల్లా ఎస్పీ కోటిరెడ్డి మాట్లాడుతూ, 50 స్కూళ్ల నుంచి 100 మంది విద్యార్థులను ఎంపిక చేసి సైబర్ కాంగ్రెస్ ద్వారా సైబర్ నేరాల శిక్షణ ఇచ్చి సైబర్ వారియర్‌లు మార్చడం జరిగిందని ఎస్పీ తెలిపారు.

ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న జిల్లా కలెక్టర్ నిఖిల, జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

అనంతరం సైబర్ నేరాలపై అవగాహన కొరకు హాండ్ బుక్‌ను విడుదల చేసి ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీఎం.ఎ.రషీద్, మహిళా పోలీస్‌స్టేషన్ సీఐ ప్రమీల ,పాల్గొన్నారు.

బాధితులకు అండగా ఉంటాం

-బిజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్‌కుమార్

తాండూరు, ఆగస్టు 11, ప్రభాతవార్త : తాండూరులో బైపాస్ రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోయిన బాధితులకు అండగా ఉంటామని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యు.రమేష్‌కుమార్ పేర్కొన్నారు. తాండూరు పట్టణంలోని సాయిపూర్‌కు చెందిన శ్యామమ్మ కుమారుడు నరేష్ బైపాస్ రోడ్డులో భూమి కోల్పోయినా పరిహారం అందించడం లేదంటూ అవేధనతో బుధవారం పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యు.రమేష్ గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బైపాస్ రోడ్డు నిర్మాణంలో భూమి కొల్పోయిన శ్యామమ్మ కుటుంబానికి ప్రభుత్వం నిర్దేశించిన పరిహారం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. శ్యామమ్మ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసువెళ్లి పరిష్కరించులా చర్యలు తీసుకుంటామని అన్నారు. అదేవిదంగా పరిహారం అందించాలని కోరిన శ్యామమ్మతో పాటు ఆమె కుమారుడు నరేష్‌పై పోలీసులు బెదిరింపులకు పాల్పడటంపై జిల్లా ఎస్పీతో పాటు, డిజీపీకి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. బాధితుల విషయంలో న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఆయన వెంట బీజేపీ మహిళా మోర్చ అధ్యక్షురాలు సాహు శ్రీలత, పట్టణ అధ్యక్షులు సుదర్శన్‌గౌడ్, ప్లోర్‌లీడర్ అంతారం లలిత, నాయకులు బంటారం భద్రేశ్వర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులను పరామర్శిస్తున్న రమేష్‌కుమార్.

బిజెపి, టిఆర్ఎస్ తోడు దొంగలు : శాబాద్ దర్శన్

మొయినాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద యాత్ర ముగింపు

మొయినాబాద్ అగస్టు 11, ప్రభాతవార్త : స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లు పూర్తవుతున్న సందర్భంగా ఏఐసీసి, టీపిసిసి ఇచ్చిన పిలుపు మేరకు కాంగ్రెస్ రాష్ట్ర ఎస్సి సెల్ ఉపాధ్యక్షుడు శాబాద్ దర్శన్ ఆధ్వర్యంలో 15 కీలో మీటర్లు ఆజాది అమృత్ కి పాదయాత్ర నిర్వహించారు, పాదయాత్ర మండలంలోని నక్కలపల్లి గ్రామం నుండి తోల్కట్ట మీదుగా మొయినాబాద్ మండలం వరకు ఆజాదికి అమృత్ యాత్ర జోరుగా, పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలతో జరిగింది, ఈ కార్యక్రమాన్ని గ్రామాల ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు, ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సి సెల్ ఉపాధ్యక్షుడు శాబాద్ దర్శన్ మాట్లాడుతూ కేంద్రలో బిజేపి, రాష్ట్రంలో టీఆర్ఎస్ రెండు పార్టీలు దోంగలే అన్నారు, స్వాతంత్రం కోసం ఎలాంటి పోరాటం చేయని బిజేపి ప్రభుత్వం ఈ రోజు దేశభక్తి పై బిజేపికి మాత్రమే కుటీల ప్రేమలు వలకబోస్తుందన్నారు, కాంగ్రెస్ పార్టీ ప్రతి స్వాతంత్ర వేడుకల్లో పేదరికాన్ని రూపుమాపడానికి, రైతులను రాజులు చేయడానికి, ప్రతి పేదవాడి నోట్లోకి మూడు పూటలా నాలుగు వేళ్లతో ముద్ద నోట్లోకి పోవడానికి, ప్రజా సంక్షేమ నిర్ణయాలు, చట్టాలు చేసింది, కాని బిజేపి మాత్రం పేదవాడి నోటకాడి కూడును లాగేసి కార్పోరేట్ కంపెనీలకు కట్టబెట్టి ఇప్పుడు వజ్రోత్సవాలు నిర్వహిస్తుందన్నారు, 8 ఏండ్ల బీజేపి పాలనలో దేశం అభివృద్ధికి ఆమడదూరంలో ఉండి పేదరికంలో పెద్ద దేశంగా తీర్చిదిద్దిందని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం పేదల భూములు కుంజుకోని పేదవాడు అకలితో నాగలి కడితే పోలీసుల పహరాపెట్టి పేదల కడుపుమీద కోడుతున్నా కేసిఆర్, రాష్ట్రంలో ఆర్టీసి, కరెంట్, పెట్రోల్ పై విపరీతంగా టాక్స్‌లు వేసి ప్రజల రక్తాన్ని తాగుతున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు బుద్ధిచెప్తారన్నారు, ఈ కార్యక్రమంలో చేవెళ్ల అసెంబ్లి రాష్ట్ర, నియోజకవర్గ, సీనియర్ నాయకులు, మండల నాయకులు, మాజి, తాజ ఎంపీటీసిలు, ఎన్ఎస్‌యూ నాయకులు కార్యకర్తలు, పెద్దఎత్తున పాల్గొన్నారు,

నేటి నుండి ఉపాధిహమీ ఫీల్డ్‌అసిస్టెంట్లు విధుల్లోకి

విధుల్లోకి చేరిన ఫిల్డ్‌అసిస్టెంట్లు.

బొంరాస్‌పేట్,ఆగస్టు11ప్రభాతవార్త : ముఖ్యమంత్రి కెసిఆర్ ఉపాధిహమీ ఫీల్డ్‌అసిస్టెంట్లను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఆదేశించడంతో గురువారం నాడు ఎంపిడిఓ పాండు సమక్షంలో బొంరాస్‌పేట్ మండల పరిధిలోని 16మంది ఫీల్డ్‌అసిస్టెంట్లు విధుల్లోకి జాయిన్‌కావడం జరిగింది.ప్రభుత్వం చాలా రోజుల నుండి తమకు విధులకు దూరంగా ఉంచడం జరిగిందని ఇన్ని రోజుల తర్వత తమను మళ్ళి విధుల్లోకి తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.గురువారం నాడుకె అంజిలయ్య,బందేప్ప,ఎం అంజిలయ్య, నర్సిములు,చంద్రశేఖర్,అంజిలయ్య,పెంటయ్య,నర్సిములు,గోపాల్, సాయప్ప,లక్ష్మయ్య,కిష్టప్ప,అంజిలయ్య గౌడ్,రాజప్ప, కిషన్‌నాయక్, నారాయణరెడ్డి 16 మంది ఎంపిడిఓ సమక్షంలో విధుల్లోకి చేరారు. అనంతరం మండల పరిషత్ కార్యలయం ముందు ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటంకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏపిఓ మల్లికార్జున్,అంజిలయ్య,నర్సిములు,వివిధ గ్రామాల ఫిల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పడకేసిన పారిశుధ్యం పట్టించుకోని సర్పంచ్

బషీరాబాద్,ఆగష్టు 11,ప్రభాతవార్త:

బషీరాబాద్ మండల పరిధిలోని మైల్వార్ గ్రామ పంచాయతీ పరిధిలో గల 10వ వార్డు (మైల్వార్ తాండ) లో పారిశుధ్యం పనులు జరగక గిరిజన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. తండాలో మురుగు కాలువలు లేక మురుగునీరు రోడ్ల గుండా ప్రవహించటంతో మట్టిరోడ్లన్నీ చిత్తడిగా మారాయని అన్నారు.ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలంటూ సర్పంచ్‌కు విన్నవించిన పట్టించుకోవటంలేదని అన్నారు.అధికారులు గ్రామాలల్లో పర్యటించి సమస్యలను పరిష్కరించేందుకు కృషీ చేయాలన్నారు. సర్పంచ్ః పంచాయతీలో నిధులు లేక దశలవారీగ అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నాం.గ్రామంలో జరిగిన అభివృద్ధి పనుల బిల్లులు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు సర్పంచ్ సీమ సుల్తానా తెలిపారు.జిపి నిధులల్లో వచ్చే రెండు లక్షలు పారిశుధ్య కార్మికుల జీతాలు,విద్యుత్ బిల్లులు చెల్లించటానికి పంచాయతీ ఇతర ఖర్చులకు సైతం సరిపోవడం లేదన్నారు.

విద్యార్థులకు ఉచితంగా బ్యాగుల పంపిణీ

-విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలి : ఎంఈఓ రాంరెడ్డి

బొంరాస్‌పేట్,ఆగస్టు11ప్రభాతవార్త ః యూత్ ఫర్ సేవ స్వచ్ఛంద సంస్థ ఆర్గనైజర్లు సతీష్,స్నేహ,అశ్విని సహకారంతో బొంరాస్‌పేట్ మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పూర్యనాయక్ తాండకు చెందిన 55మంది విద్యార్థులకు యూత్ ఫర్ సేవ సంస్థ సహకారంతో తెలంగాణ విద్యావంతు వేదిక నాయకులు రవీందర్‌గౌడ్ అధ్వర్యంలోఉచిత బ్యాగులను అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల చదువుకు పేదరికం అడ్డుకాదని కష్టపడిచదివి ఉన్నతస్థాయికి ఎదగాలని ఎంఈఓ రాంరెడ్డి అన్నారు.ఉన్నత పాఠశాలలో చదువుతున్న పూర్యనాయక్‌తాండకు చెందిన 55మంది విద్యార్థులకు ఉచితంగా బ్యాగులను అందించారు.యూత్ ఫర్ సేవ సంస్థ ఆర్గనైజర్లు గత ఆరు సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచిత బ్యాగులు, నోటుపుస్తకాలు, నిఘంటువులు,పెన్నులు,పెన్సిళ్లు,రైతు కుటుంబాలకు ఆర్థిక చేయూత,కరోనా సమయంలో కరోనా కిట్లు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్‌ఎంపిపి నారాయణరెడ్డి,సర్పంచ్ వెంకటమ్మ,ప్రధానోపాధ్యాయులు శ్రీహరిరెడ్డి,టీవివి నాయకులు అనిల్ కుమార్,లక్ష్మి,శ్రీప్రియ,ఉపాధ్యాయులు వెంకటయ్య, సుధాకర్, రవిందర్,ఎస్ఎంసిచైర్మన్ కృష్ణయ్య,దోమ అంజిలయ్య పాల్గొన్నారు.

18వ రోజుకు చేరిన విఆర్‌ఏల సమ్మె

బొంరాస్‌పేట్,ఆగస్టు18ప్రభాతవార్త ః

బొంరాస్‌పేట్ మండల కేంద్రంలో విఆర్‌ఏలు చేస్తున్న నిరవధిక సమ్మె నేటితో 18రోజుకు చేరుకుంది.తహసీల్దార్ కార్యలయం ముందు 18వ రోజు రూపంలో కూర్చోని తమ నిరసనను తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నిండు అసెంబ్లీలో ఇచ్చిన హమీ ప్రకారం తమకు పే స్కేల్ ఇవ్వాలని అన్నారు.విఆర్‌ఏలు తమ డిమాండ్లను ప్రభుత్వం అమలు చేసేవరకు సమ్మె విరమించేది లేదన్నారు.ప్రభుత్వం వెంటనే విఆర్‌ఏల సమస్యలను పరిష్కారించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో విఆర్‌ఏల సంఘం మండల అధ్యక్షులు మేకల మోహన్, రాజ్‌కుమార్, రాఘు, భీములు,వెంకట్‌రాములు,తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యలయం ముందు నిరసన తెలుపుతున్న విఆర్‌ఏలు.

స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా ఫ్రీడం రన్

.2కె రన్‌లో పాల్గొన్న అధికారులు.

చౌడపూర్ మండల కేంద్రంలో ఫ్రీడం రన్ నిర్వహిస్తున్న దృశ్యం

బషీరాబాద్ మండలంలో ఫ్రీడం రన్

చిన్ననందిగామలో ఫ్రీడమ్ రన్‌ను ప్రారంభిస్తున్న సర్పంచ్ తదితరులు

కొడంగల్‌లో ఫ్రీడం రన్‌లో పాల్గొన్న ఎస్సై, మున్సిపల్ వైస్‌చెర్మేన్ తదితరులు

బొంరాస్‌పేట్ మండలంలో

బొంరాస్‌పేట్,ఆగస్టు11ప్రభాతవార్త ః భారత 75వ స్వతంత్ర్య వజ్రోత్సవాలలో భాగంగా బొంరాస్‌పేట్ ఎస్ఐ నయుమోద్దీన్ అధ్వర్యంలో పోలీస్ సిబ్బంది,ప్రజలతో కలిసి గురువారం నాడు ఉదయం 7గంటలకు మండల కేంద్రం నుండి తుంకిమెట్ల రోడ్డు వరకు ఫ్రీడమ్ 2కె రన్ నిర్వహించారు.మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ పాండు,మాజీ వైస్‌ఎంపిపి నారాయణరెడ్డి, ఉపాధ్యాయులు,విద్యార్థులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

చౌడపూర్ మండలంలో

చౌడపూర్ ఆగస్టు11,ప్రభాతవార్త : భారత స్వాతంత్ర 75వ వజ్రోత్సవాల సందర్భంగా చౌడపూర్ మండల కేంద్రంలో ఫ్రీడం రన్ కార్యక్రమం నిర్వహించారు.మండల జడ్పిటిసి రాందాస్ నాయక్ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు.విద్యార్థులు,యువకులు,పెద్ద ఎత్తున పాల్గొని జాతీయ జెండాలతో ఫ్రీడం రన్‌లో ఉత్సాహంతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి శంకర్,పంచాయతీ సెక్రటరీ రాజిరెడ్డి,సహెడ్ మాస్టర్ తిమ్మ,ఉపాధ్యాయ బృందం, పోలీసు బృందం,శంకర్,మక్త వెంకటాపూర్,రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు యాదయ్య,వార్డు సభ్యులు గౌస్, అశోక్,విద్యార్థులు,ఫ్రీడమ్ రన్‌లో పాల్గొన్నారు.

బషీరాబాద్ మండలంలో

బషీరాబాద్,ఆగష్టు 11,ప్రభాతవార్త: స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం మండల పరిధిలోని సత్యసాయి గ్యాస్ ఆఫీస్ నుండి 02 కిలోమీటర్ల దూరం వరకు ఫ్రీడం రన్ నిర్వహించామని బషీరాబాద్ ఎంపిడివో రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి బషీరాబాద్ ఎంపిపి కరుణ,ఎస్ఐ అన్వేష్ రెడ్డి పాల్గొని పరుగు ఫ్రీడం రన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన యువతీ,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని తెలిపారు.ఫ్రీడం రన్ లో విజయం సాధించిన వారికి షీల్డ్ మనీ అందజేశారు.2 కిలోమీటర్ల ఫ్రీడం రన్‌లో గెలుపోందిన శ్రీశైలం నవల్గా మొదటి బహుమతి, రాథోడ్ తులసిరామ్ కొత్లాపూర్ రెండవ బహుమతి,మల్లేష్ కొర్విచెడ్ మూడవ బహుమతి పురుషులకు అందించగా,1 కిలోమీటర్ ఫ్రీడం రన్‌లో గెలుపొందిన యువతులు మొదటి విజేత వి.నందిని 10వ తరగతి కెజిబివి పాఠశాల,రెండవ విజేత సి.రాజేశ్వరి 10వ తరగతి కెజిబివి పాఠశాల,మూడవ విజేత సిహెచ్.అంకిత 10వ తరగతి కెజిబివి పాఠశాల బషీరాబాద్.ఫ్రీడం రన్‌లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి పదిహేను వందలు,రెండవ బహుమతి వెయ్యి రూపాయలు,మూడవ బహుమతి ఐదు వందల రూపాయలు షీల్డ్ మనీ అందించారు.ఈ కార్యక్రమంలో బషీరాబాద్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్,సర్పంచ్ పర్వినా బేగం,పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్ మండలంలో

కొడంగల్,ఆగష్టు 11ప్రభాతవార్త : సా స్వతంత్ర భారత వజ్రో త్సవాలను పురస్కరించుకొని కొడంగల్ ఎస్సై రవి అద్వ ర్యంలో నిర్వహించిన ఫ్రీడం రన్ కార్యక్రమం విజయవంత మైంది.గురువారం పట్